మీ సమస్యను
మీడియాకు చెప్పాలని ఉందా?
M.V.S.G.TILAK
M.Sc B.Ed
Uttarandra Regional Bureau Chief
MANAM daily paper AP & TG
journalist.tilak03@gmail.com
Whatsapp :9494524365
Please send ur news items,
we will publish it on our platform.
manamepaper.com
సంప్రదించండి



మనం
జనంకోసం అక్షర యజ్ఞం...
ఉమ్మడి
ఉత్తరాంధ్ర జిల్లాలు
07 శనివారం ఫిబ్రవరి 2026 పేజిలు:8

# విశాఖ మెట్రో రీజియన్ డెవలప్ మెంట్ అధికారులతో మంత్రి నారాయణ సమీక్ష



అమరావతి మనం ఉత్తరాంధ్ర ప్రాంతీయ ప్రత్యేక ప్రతినిధి : విశాఖపట్నం గ్రేటర్ మున్సిపల్ కార్పొరేషన్ మెట్రో రీజియన్ డెవలప్మెంట్ అధికారులతో మంత్రి నారాయణ శుక్రవారం సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి జీవీఎంసీ కమిషనర్ కేతన్ గార్గ్,వీఎంఆర్డీఏ కమిషనర్ తేజ్ భరత్ ,టౌన్ ప్లానింగ్ డైరెక్టర్ విద్యుల్లత,,ఇతర అధికారులు హాజరయ్యారు.వీఎంఆర్డీఏ మాస్టర్ ప్లాన్,ఇతర అభివృద్ధి పనులు వేగవంతం చేయడంపై మంత్రి చర్చించారు.జీవీఎంసీ పరిధిలో చేపట్టాల్సిన పలు అభివృద్ధి పనులపై అడిగి తెలుసుకున్నారు. వీఎంఆర్డీఏ మాస్టర్ ప్లాన్ పై వచ్చిన అభ్యంతరాలు, సూచనలతో మరోసారి నోటిఫికేషన్ ఇవ్వాలని ఆదేశించారు .కైలాసగిరి, కంభాల కొండ, జూపార్క్ లను కలిపి టూరిజం ప్రాజెక్ట్గా అభివృద్ధి చేయాలని సూచించారు. వెలంపేట మురికివాడలో నివసిస్తున్న 177 మందికి ఇళ్లు నిర్మించేందుకు చర్యలు చేపట్టాలని ఆదేశించారు. ఇటీవలే సీఎం ఆదేశాలతో వెలంపేట స్లమ్లో పర్యటించి అక్కడి వారి బాధలు అడిగి తెలుసుకున్న మంత్రి త్వరలోనే ఇళ్ల నిర్మాణానికి శంఖుస్థాపన చేయాలని నిర్ణయించారు. విశాఖపట్నం మంచినీటి రక్షణపై ప్రణాళికల రూపొందించాలని అధికారులకు ఆదేశించారు.

# ప్రతి పౌరునికి అభా గుర్తింపు కార్డు తప్పనిసరి

## జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి కృష్ణమూర్తి నాయక్



**అల్లూరి జిల్లా పాడేరు మనం ప్రతినిధి ఫిబ్రవరి 6 :** ప్రతి పౌరునికి అభా గుర్తింపు కార్డు తప్పనిసరిగా ఉండాలని అల్లూరి సీతారామరాజు జిల్లా వైద్య ఆరోగ్యాధికారి డి.కృష్ణమూర్తి నాయక్ అన్నారు. శుక్రవారం జిల్లా వైద్య ఆరోగ్యశాఖ కార్యాలయంలో ఆయుష్మాన్ భారత్ డిజిటల్ హెల్త్ మిషన్ కార్యక్రమం కరపత్రాల ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ప్రతి పౌరుడికి 14 అంకెలతో కూడిన ప్రత్యేక అభా ఐడి హెల్త్ కార్డు ఉండాలని వైద్య సేవలను మరింత పారదర్శకంగా వేగంగా అందించేందుకు ఈ కార్డు ఎంతగానో దోహదపడుతుందని ఆయన పేర్కొన్నారు. ఏ ఐడి ద్వారా రోగి యొక్క పూర్తి వైద్య చరిత్ర (మందుల ప్రిస్క్రిప్షన్లు ల్యాబ్ రిపోర్టు డిశ్చార్జ్ సమ్మారీలు) డిజిటల్ రూపంలో నిక్షిప్తమై ఉంటాయని దీనివలన పాత రిపోర్టు వెంటనే తీసుకోవాల్సిన అవసరం ఉంటుందని ఆయన అన్నారు. జిల్లా ఆస్పత్రిలో వైద్య చికిత్సలు పొందే సమయంలో ఈ ఐడి ఎంతగానో ఉపయోగపడుతుందని అన్నారు. ఓపిలో కూడా వేగంగా రిజిస్ట్రేషన్ అవుతుందని అన్నారు. అలాగే రోగి యొక్క అనుమతి లేకుండా మీ ఐడి లో ఉన్న వివరాలు చూడడం ఎవరికి సాధ్యం కాదన్నారు. జిల్లాలో అన్ని శాఖల అధికారుల సమన్వయంతో 35 పీహెచ్ల పరిధిలో ఉన్న గ్రామాల పౌరులకు అవగాహన కల్పించి 100 శాతం అభా ఐడి నమోదు పూర్తిచేసేలా చర్యలు తీసుకోవాలని ఆదేశాలు జారీ చేస్తారు. ముఖ్యంగా క్షేత్రస్థాయిలో పనిచేసే సిబ్బంది అభా ఐడి త్వరగతిన పూర్తిచేసి ఈ హెచ్ ఆర్ సేవలు విస్తృతం చేయాలని సూచించారు. మరింత సమాచారం కోసం టోల్ ఫ్రీ నెంబర్ 14477ను సంప్రదించాలని, abdm.gov.in వెబ్సైట్ను సందర్శించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా వైద్య ఆరోగ్యశాఖ పర్యవేక్షణ అధికారి (ఎన్ హెచ్ ఎం) డాక్టర్ ఎం కిరణ్ కుమార్, కార్యాలయం సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# విశాఖ సిపి కి కృతజ్ఞతలు తెలిపిన యువతి



**విశాఖపట్నం మనం ఉత్తరాంధ్ర ప్రాంతీయ ప్రత్యేక ప్రతినిధి :** విశాఖ నగర పోలీస్ కమిషనర్ కి ఓ యువతి కృతజ్ఞతలు తెలిపిన సంఘటన శుక్రవారం చోటుచేసుకుంది. సంఘటనకు సంబంధించిన వివరాలు ఇలా ఉన్నాయి.మహారాణిపేట పోలీస్ స్టేషన్ పరిధి లో ఒక వ్యక్తి తను పనిచేసిన ఆఫీస్ లో అత్యవసర పని నిమిత్తము ఒక యువతి దగ్గర రూ.1,10,000/- తీసుకొని, ఆమెకు డబ్బులు ఇవ్వకుండా ఇబ్బందిపెడుతున్నాడు. ఆ సమయంలో ఆ యువతి ఏమి చేయాలో దిక్కుతోచని స్థితిలో విశాఖ నగర్ పోలీస్ కమిషనర్ డా. శంఖబ్రత బాగ్చి,అదనపు జిల్లా మెజిస్ట్రేట్ ని కలిసి తన సమస్యను తెలియజేశారు. అనంతరం సీపీ ఆదేశాల మేరకు మహారాణిపేట పోలీస్ స్టేషన్ సీఐ దివాకర్ యాదవ్ సదరు వ్యక్తిని పిలిపించి,మాట్లాడి ఆమెకు ఇవ్వవలిసిన రూ.1,10,000/- ఇప్పించారు. తనకు సహాయం చేసిన సీపీకి మరియు మహారాణిపేట పోలీస్ స్టేషన్ సీఐకి సదరు యువతి తన హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు.

# మరింతగా ప్రకాశించనున్న మత్స్యసాగరమాల


- నేటి నుండి రెండవ విడత ఇన్స్టలేషన్
- మొదటి దశలో విజయవంతంగా 1594 లైట్ల ఏర్పాటు.
- రెండవ దశలో 28 గ్రామాల్లో 576 లైట్ల ఇన్స్టలేషన్





విశాఖపట్నం మనం న్యూస్.ఫిబ్రవరి 06 : కేంద్ర పౌర విమానయాన శాఖ మంత్రి కింజరాపు రామ్మోహన్ నాయుడు చేపట్టిన ప్రతిష్టాత్మక కార్యక్రమం మత్యసాగర మాల.. ఇప్పటికే గంగపుత్రుల జీవితాల్లో కొత్త వెలుగులు పంచుతున్న సంగతి తెలిసిందే. శ్రీకాకుళం పార్లమెంట్ పరిధిలోని మత్స్యకార గ్రామాల్లో తీరానికి వెళ్లే రహదారులకు వెలుగులు అందించాలనే లక్ష్యంతో కోల్ ఇండియా సంస్థ సి.ఎస్.ఆర్ నిధులను ఉపయోగించుకుని సోలార్ లైటింగ్ ను రామ్మోహన్ నాయుడు ఏర్పాటు చేశారు. మొదటి దశలో జిల్లాలోని 1594 లైట్లను 91 పైగా గ్రామాల్లో 100పైగా తీరానికి ఉన్న దారుల్లో ఏర్పాటు చేశారు. పూర్తిగా సూర్యరశ్మిని ఉపయోగించుకుని ఎటువంటి ఖర్చు లేకుండా తీరంలో విశేషంగా వెలుగులు అందిస్తున్న మత్యసాగర మాల పథకం పట్ల సిక్కోలు గంగపుత్రులు ఆనందం వ్యక్తం చేస్తున్నారు. సగటున ఒక్కో గ్రామానికి 30కి పైగా లైట్లను ఏర్పాటు చెయ్యగా ఒక్కో లైటు విలువ 27 వేలకు పైగా అవుతుండటం గమనార్హం. శ్రీకాకుళం తీరప్రాంతం అంతటికీ వెలుగులు అందించాలని లక్ష్యంగా పెట్టుకున్న రామ్మోహన్ నాయుడు.. మొదటి విడత ఇన్స్టలేషన్ విజయవంతంగా పూర్తి అవ్వడం.. అంతే స్థాయిలో పథకం సత్ఫలితాలు అందిస్తూ ఉండటంతో.. రెండవ విడత లైట్ల ఏర్పాటుకు దిశా నిర్దేశం చేశారు. ఈ రెండవ విడతలో భాగంగా జిల్లాలోని మందస, వజ్రపు కొత్తూరు, గారతో పాటు శ్రీకాకుళం రూరల్ మండలాల్లో 28 గ్రామాల్లో 576 లైట్లను ఏర్పాటు చెయ్యనున్నారు. ఇందుకోసం అవసరమైన మెటీరియల్ ఇప్పటికే గ్రామాలకు చేరగా.. ఇన్స్టలేషన్ పనులు కూడా వేగంగా జరుగుతున్నాయి. ఈ నేపథ్యంలో రెండవ విడత లైట్ల ఏర్పాటు ప్రక్రియ మరొక్క పది రోజుల్లో ముగుస్తుందని పర్యవేక్షక కమిటీ స్పష్టం చేశారు. కాగా మత్స్యకారులు.. తాము వేట మొదలు పెట్టిన నాటి నుండి ప్రధాన సమస్యగా మారిన ఈ అంధకార సమస్యను.. తాము అడగకుండానే పరిష్కారం చూపించిన రామ్మోహన్ నాయుడు కు సిక్కోలు మత్స్యకారులు ధన్యవాదాలు తెలుపుతున్నారు. దేశానికి మారుమూలన ఉన్న శ్రీకాకుళం జిల్లాలో కేంద్ర మంత్రి రామ్మోహన్ నాయుడు మస్తిష్కం నుండి పుట్టిన ఈ ఆలోచన.. ఇప్పుడు దేశానికి ఆదర్శంగా మారింది.

# సైబర్ భద్రతపై అవగాహన సదస్సు నిర్వహించిన సిపి






**విశాఖపట్నం మనం ఉత్తరాంధ్ర ప్రాంతీయ ప్రత్యేక ప్రతినిధి:** విశాఖపట్నం సిటీ సెక్యూరిటీ కౌన్సిల్ కార్యాలయంలో ఉద్యోగుల కోసం సైబర్ భద్రతపై ఒక ప్రభావవంతమైన అవగాహన సదస్సును నిర్వహించారు. అభివృద్ధి చెందుతున్న సైబర్ ముప్పులు మరియు నివారణ చర్యల పట్ల ఉద్యోగులను చైతన్యపరచడమే ఈ కార్యక్రమ ప్రధాన ఉద్దేశం అన్నారు.ఈ సదస్సులో విశాఖ పట్నం సిటీ పోలీస్ కమిషనర్ వి సి ఎస్ సి చైర్మన్ డాక్టర్ శంఖబ్రత బాగ్చీ, ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా సిపి మాట్లాడుతూ, వివిధ రకాల సైబర్ మోసాలు, సైబర్ నేరాలను అరికట్టే మార్గాలు, రోజువారీ డిజిటల్ జీవితంలో తీసుకోవాల్సిన జాగ్రత్తలు, సైబర్ నేరం జరిగినప్పుడు సకాలంలో ఫిర్యాదు చేయాల్సిన ప్రాముఖ్యత గురించి వివరంగా వివరించారు. ఆయన తన ప్రసంగంలో కొన్ని నిజ జీవిత ఉదాహరణలను పంచుకోవడం ద్వారా ఈ సెషన్ ఎంతో సమాచారత్మకంగా మరియు ఆసక్తికరంగా సాగింది.ఈ కార్యక్రమం వి.సి.ఎస్.సి సైబర్ సెక్యూరిటీ ఫోరం జాయింట్ సెక్రటరీ కిషోర్ దాసరి పర్యవేక్షణలో నిర్వహించారు. విసిఎస్సి సెక్రటేరియట్ టీం సభ్యులు అసిస్టెంట్ డైరెక్టర్ సీమా సిక్రీ, ప్రాజెక్ట్ మేనేజర్ మిస్టర్ నవీన్ జె, ఈ కార్యక్రమ సమన్వయకర్తలుగా వ్యవహరించి విజయవంతం చేశారు.ఈ కార్యక్రమ నిర్వహణకు సహకరించి, అద్భుతమైన 4లో

# శ్రీముఖలింగం శివరాత్రి ఉత్సవాల పై మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు ఆరా

## వైభవంగా ఉత్సవాలు.. భక్తులకు ఇబ్బందులు లేకుండా పకడ్బందీ ఏర్పాట్లు చేయాలని జిల్లా అధికారులకు ఆదేశం





**టెక్కలి, ఫిబ్రవరి 06 మనం న్యూస్ :** శ్రీముఖలింగ క్షేత్రంలో మహాశివరాత్రి ఉత్సవాలను అత్యంత వైభవంగా, భక్తులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా నిర్వహించాలని రాష్ట్ర వ్యవసాయ శాఖా మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు ఆదేశించారు.

ఈ మేరకు శుక్రవారం ఆయన జిల్లా కలెక్టర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్, ఎస్పీ కేవీ మహేశ్వర్ రెడ్డిలతో ఫోన్ ద్వారా మాట్లాడి ఏర్పాట్లపై ఆరా తీశారు. దక్షిణ కాశిగా ప్రసిద్ధి చెందిన జలుమూరు మండలం శ్రీముఖలింగంలో ఫిబ్రవరి 15 నుంచి 18 వరకు జరిగే ఉత్సవాలకు రాష్ట్రం నలుమూలల నుంచి భక్తులు వస్తారని, వారందరికీ సంతృప్తికరమైన దర్శనం కల్పించాలని మంత్రి సూచించారు. గత అనుభవాలను దృష్టిలో ఉంచుకుని ఎక్కడా చిన్న పొరపాటు కూడా జరగకుండా చూడాలి. వంశధార నదిలో పుణ్యస్నానాలు ఆచరించే సమయంలో భద్రతా ఏర్పాట్లు పటిష్టంగా ఉండాలి. తాగునీరు, పారిశుధ్యం, విద్యుత్ సరఫరాలో ఎక్కడా అంతరాయం కలగకూడదని కలెక్టర్‌కు స్పష్టం చేశారు. భద్రతా పరంగా ఎస్పీ కేవీ మహేశ్వర్ రెడ్డికి మంత్రి పలు సూచనలు చేశారు. క్షేత్ర పరిసరాల్లో నిరంతరం సీసీ కెమెరాల నిఘా ఉండాలని, ట్రాఫిక్ ఇబ్బందులు లేకుండా చూడాలని పేర్కొన్నారు. ముఖ్యంగా చక్రతీర్థ స్నానాల సమయంలో భక్తుల రక్షణ కోసం గజఈతగాళ్లను అందుబాటులో ఉంచాలని ఆదేశించారు. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా నిరంతర పర్యవేక్షణతో శివరాత్రి వేడుకలను విజయవంతం చేయాలని మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు అధికారులకు సూచించారు.

## శ్రీ శ్రీ శ్రీ పంచధామా క్షేత్రం ఆలయ 6వ వార్షికోత్సవానికి మంత్రికి ఆహ్వానం



**టెక్కలి జనవరి 06 మనం న్యూస్ :** శ్రీకాకుళం జిల్లా, టెక్కలి నియోజకవర్గం ,కోటబొమ్మాళి మండలం, చిన్న హరిశ్చంద్రపురం గ్రామంలో వెలసిన శ్రీ శ్రీ శ్రీ పంచధామ క్షేత్రం ఆలయ 6వ వార్షికోత్సవం సందర్భంగా రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడ్ని ఆలయ కమిటీ సభ్యులు శుక్రవారం మర్యాద పూర్వకంగా ఆహ్వానించారు. ఈ సందర్భంగా వార్షికోత్సవ కార్యక్రమాల వివరాలతో కూడిన గోడపత్రికను వంశధార డిసి చైర్మన్ కర్రి అప్పారావు, హరిచంద్రపురం మాజీ సర్పంచ్ పూజారి శైలజ, పిఎసిఎస్ డైరెక్టర్ సాసు మహంతు ఆనందరావు, ఊడికలపాడు సర్పంచ్ గుండ లక్ష్మణరావు , మూల సింహాచలం, తో పాటు ఆలయ కమిటీ సభ్యులు కలిసి ఘనంగా ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు, భక్తులు పాల్గొన్నారు. ఈ నెల 14 నుంచి 16 వరకు జరగనున్నాయని కమిటీ సభ్యులు తెలిపారు.

# బస్ కాంప్లెక్స్ నిర్మాణానికి ప్రభుత్వ చర్యలు

## - ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు



**భీమునిపట్నం, మనం ప్రతినిధి:** తగరపువలస బస్ కాంప్లెక్స్ నిర్మాణానికి ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని భీమిలి ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు చెప్పారు. బస్ కాంప్లెక్స్ కోసం కేటాయించిన 4 ఎకరాల భూమిని ఆర్టీసీ ఆర్.ఎం. అప్పలనాయుడితో కలిసి శుక్రవారం ఆయన పరిశీలించారు. అనంతరం మీడియాతో మాట్లాడుతూ కాంప్లెక్స్ తో పాటు వాణిజ్య అవసరాల దృష్ట్యా మాల్ ను కూడా అందుబాటులోకి తీసుకువస్తామని తెలిపారు. 2016 లో శంకుస్థాపన చేసిన బస్ కాంప్లెక్స్ ఈ ప్రాంత ప్రజల కలగా అభివర్ణించారు. రవాణా వ్యవస్థలో వచ్చిన మార్పుల నేపథ్యంలో ఆర్టీసీ ఎలక్ట్రికల్ బస్సులకు ప్రాధాన్యమిస్తోందన్నారు. భోగాపురం ఎయిర్ పోర్టులో మరో 5 నెలల్లో పూర్తి స్థాయి కార్యకలాపాలు ప్రారంభం కానున్నందున బస్ కాంప్లెక్స్ కు విపరీతమైన డిమాండ్ ఉంటుందని వెల్లడించారు. కాంప్లెక్స్ నిర్మాణ అంచనాలు, డిజైన్ లను ప్రభుత్వానికి పంపించామన్నారు. ఈ స్థలంలో నిర్మించిన కబేళాలో ఎలాంటి కార్యకలాపాలు జరగని కారణంగా ఇతర అవసరాలకు వాడనున్నట్టు చెప్పారు. ఇదే స్థలంలో ఉన్న ఆలయం గురించి ఆలోచించి నిర్ణయం తీసుకుంటామని పేర్కొన్నారు. భూగర్భ జలాలు ఉప్పునీటి మయంగా ఉన్నాయని, తాగు నీటి విషయంలో జీవీఎంసీ నాణ్యత ప్రమాణాలు పాటించడం లేదని స్థానికులు ఫిర్యాదు చేశారని వివరించారు. సమస్య పరిష్కారానికి ఒక నిర్దిష్టమైన కార్యాచరణను రూపొందిస్తామన్నారు. జోనల్ కమిషనర్ నాగేంద్ర, జెడ్పీటీసీ గాడు వెంకటప్పుడు, కార్పొరేటర్ గాడు చిన్ని కుమారి లక్ష్మి, కూటమి నాయకులు చిక్కాల విజయ్ బాబు, తమ్మిన సూరిబాబు, కొప్పల రమేష్, జీరు సత్యం, భువనేశ్వరి, గొలగాని నరేంద్ర, గరికిన కింగ్, పాసి త్రినాథ్ తదితరులు పాల్గొన్నారు.

## ఉపాధ్యాయుల సమస్యలు పరిష్కరించాలని యూటీఎఫ్ నాయకుల వినతి



**టెక్కలి ఫిబ్రవరి 06 మనం న్యూస్ :** రాష్ట్రంలో ఉపాధ్యాయులు ఎదుర్కొంటున్న సమస్యలను వెంటనే పరిష్కరించాలని ఉపాధ్యాయ సంఘ ప్రతినిధులు (యూటీఎఫ్) నాయకులు రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు ని కోరారు. ఈ సందర్భంగా కోటబొమ్మాళి మండలం , నిమ్మాడలోని ఆయన కార్యాలయంలో యూటీఎఫ్ నాయకులు కలిసి వినతిపత్రాన్ని అందజేశారు. త్వరలో ప్రారంభం కానున్న అసెంబ్లీ సమావేశాల్లో ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారానికి తగిన నిధులు కేటాయించాలని వారు కోరారు. అదేవిధంగా వేతన సవరణ కమిటీని వెంటనే నియమించాలన్నారు. సీపీఎస్‌ను రద్దు చేసి పాత బకాయిలను చెల్లించాలని వినతిపత్రంలో వారు స్పష్టం చేశారు.మంత్రిని కలిసిన వారిలో ఉపాధ్యాయులు శ్రీనివాసరావు, గిరిధర్, తదితరులు వున్నారు.

## వేసవిలో తాగునీటి ఎద్దడి నివారణకు ముందస్తు చర్యలు




**గొలుగొండ ఫిబ్రవరి 6మనం న్యూస్:** గొలుగొండ మండలంలో వేసవిలో తాగునీటి ఎద్దడి తలెత్తకుండా ముందస్తు చర్యలు చేపట్టినట్లు ఎంపిడిఒ శ్రీనివాస్ తెలిపారు. శుక్రవారం గొలుగొండ ఎంపిడిఒ కార్యాలయంలో బోర్ల మరమ్మత్తుల కోసం ప్రత్యేక కార్యక్రమాన్ని ఎంపీపీ మణికుమారి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎంపిడిఒ మాట్లాడుతూ జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు ఈ కార్యక్రమం చేపట్టామని, మండలంలో ఎక్కడా తాగునీటి సమస్య తలెత్తకుండా చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు.ప్రస్తుతం మండలంలో ఉన్న బోర్లలో మరమ్మత్తులు అవసరమైన వాటిని గుర్తించి రిపేర్లు చేపడుతున్నట్లు చెప్పారు. ఈ కార్యక్రమంలో మండల పరిషత్ ఏవో మహేశ్వరరావు తో పాటు బోరు మెకానిక్లు శ్రీను, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## కళ్యాణ మహాశివరాత్రి గోడ పత్రిక ఆవిష్కరించిన -ఎమ్మెల్యే రాజు



**చోడవరం మనం ప్రతినిధి ఫిబ్రవరి 06:** రాష్ట్రంలోని ప్రసిద్ధి గాంచిన స్వయం భు గంగా సమేత గౌరీ పరమేశ్వరుల ఆలయంలో రానున్న కళ్యాణ మహాశివరాత్రి ఉత్సవాలను పురస్కరించుకొని శుక్రవారం స్థానిక ఎమ్మెల్యే కె.ఎస్.ఎన్. ఎస్.రాజు చేతుల మీదుగా గోడ పత్రిక ఆవిష్కరించినట్లు ఆలయ ఈ.వో ఎస్.వి.వి. సత్యనా రాయణ మూర్తి తెలిపారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఈ ఏడాది మహాశివరాత్రి ఉత్సవాలను ఘనంగా నిర్వహించాలని ఆలయ కమిటీ, అర్చ కులు, ఈవో కు సూచించారు. భక్తులు, ప్రజలకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా ఏర్పాట్లు అన్ని సజావుగా జరగాలన్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ ఉత్సవ కమిటీ చైర్మన్ గూనూరు సురేష్, పిఎసిఎస్ అధ్యక్షుడు గూనూరు ములునాయుడు, గోవాడ సుగర్స్ మాజీ చైర్మన్ గూనూరు మల్లునాయుడు, మాజీ ఎం.పీ.పీ గూనూరువెంకట సత్యనారాయణ (పెద బాబు), సకురు కోటేశ్వరరావు, ఆలయ ప్రధానఅర్చకులు కొడ మంచిలి షణ్ముఖ శ్రీనివాస్, సంగీస విగ్నేష్, కొడమంచలి చలపతిరావు, ఆలయ కమిటీ సభ్యులు భక్తులు తదితరులు పాల్గొన్నారు.

## అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేసిన గంటా



**భీమునిపట్నం, మనం ప్రతినిధి:** జీవీఎంసీ 3 వ వార్డు పరిధిలో రూ.1.27 కోట్ల విలువైన అభివృద్ధి పనులకు భీమిలి ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు శుక్రవారం శంకుస్థాపన చేశారు. అలాగే రూ.42 లక్షలతో ఆధునికరించిన కృష్ణా నగర్ కమ్యూనిటీ హాల్ కు ప్రారంభోత్సవం చేశారు. నేరళ్ల వలస కాలనీ, ఎగువ పేట, గొల్లలపాలెం, అప్పికొండ వారి వీధి, కృష్ణ కాలనీ, నల్లి వీధి తదితర ప్రాంతాల్లో రోడ్లు, డ్రెయిన్ల తదితర పనులను చేపట్టనున్నారు. నియోజక వర్గంలోని ప్రతి జీవీఎంసీ వార్డులో రూ. 15 కోట్ల విలువైన పనులు జరుగుతున్నాయని చెప్పారు. కార్యక్రమంలో జోనల్ కమిషనర్ నాగేంద్ర, జడ్పీటీసీ గాడు వెంకటప్పుడు, కార్పొరేటర్లు గంటా అప్పలకొండ, గాడు చిన్ని కుమారి లక్ష్మి, కూటమి నాయకులు చిక్కాల విజయ్ బాబు, గంటా నూకరాజు, గొలగాని నరేంద్ర తదితరులు పాల్గొన్నారు.

# నాటక పోటీలకు ఆహ్వాన పత్రాలు అందజేత



**ఆనందపురం మనం న్యూస్. ఫిబ్రవరి 6:** ఉత్తరాంధ్ర పౌరాణిక పద్యనాటక కళాకారుల సంక్షేమ సంఘం అనుబంధ సంస్థ 'విశాఖ ఉషారాణి కల్చర్ అసోసియేషన్' ఆధ్వర్యంలో కీర్తిశేషులు బి.వి.ఏ. నాయుడు జ్ఞాపకార్థం ఈ నెల 9వ తేదీన మద్దిలపాలెం కళా భారతి వేదికగా పౌరాణిక పద్యనాటక ఏకాంకిక పోటీలు నిర్వహించనున్నారు. ఈ కార్యక్రమానికి సంబంధించి ప్రముఖులకు ఆహ్వాన పత్రికలను అందజేశారు. జీవీఎంసీ అదనపు కమిషనర్ పల్లి నల్లన్నయ్య, మాత రికార్డింగ్స్ సెంటర్ అధినేత పల్లి నాగభూషణం, గంటా అప్పల నాయుడులకు నిర్వాహకులు మర్యాదపూర్వకంగా ఆహ్వానాలు అందించారు. ఈ కార్యక్రమంలో కళాకారులు కలియుగ అర్జునుడు కురిటి సత్యం నాయుడు, వంకాయల మారుతి ప్రసాద్, ఉప్పాడ అప్పారావు, పట్నాయక్, కొత్తూరు శివప్రసాద్, అల్లాడ సత్తిబాబు, జర్నలిస్టు అద్దంకి సాంబశివరావు తదితరులు పాల్గొన్నారు. కార్యక్రమ నిర్వాహకుడు తిరునగరి శ్రీనివాసరావు పాల్గొని ఏర్పాట్లను పర్యవేక్షించారు .పౌరాణిక నాటక కళలను ప్రోత్సహించడం, యువతలో సాంప్రదాయ రంగస్థలంపై ఆసక్తి పెంపొందించడం ఈ పోటీల ముఖ్య ఉద్దేశమని నిర్వాహకులు తెలిపారు.

# స్వచ్ఛ రథం సేవలు ప్రారంభం



**ఆనందపురం. మనం న్యూస్. ఫిబ్రవరి 6 :** ప్రభుత్వ ఆదేశాల మేరకు ఆనందపురం మండలంలోని అన్ని గ్రామ పంచాయతీల ప్రజల వద్ద నుండి పేపర్లు, ప్లాస్టిక్, గాజు, అట్టపెట్టెలు, ఇనుము, స్టీలు తదితర పొడిచెత్తను నిర్ణయించిన రేట్లకు సేకరించుట నిమిత్తం స్వచ్ఛ రథం ను స్థానిక శాసన సభ్యులు గంటా శ్రీనివాసరావు ఇటీవల ప్రారంభించారు.సదరు స్వచ్ఛ రథం పంచాయతీలలో తిరుగుటకు అధికారులు షెడ్యూల్ ఖరారు చేశారు. షెడ్యూల్ ప్రకారం ప్రతి గ్రామ పంచాయతీకి నెలకు ఒక్కసారి మాత్రమే ఈ స్వచ్ఛ రథం వస్తుందని కావున ఆనందపురం మండలంలోని అన్ని గ్రామ పంచాయతీల ప్రజలు తమ వద్ద ఉన్న పేపర్లు, ప్లాస్టిక్, గాజు, అట్టపెట్టెలు, ఇనుము, స్టీలు తదితర పొడిచెత్తను దాచి ఉంచి, తమ గ్రామానికి వచ్చినప్పుడు స్వచ్ఛ రథం ఆపరేటర్‌కు అందజేసి, అందుకు సమానమైన నిత్యావసర సామగ్రిని పొందవలసిందిగా మండలపరిషత్ అభివృద్ధి అధికారిణి డాక్టర్ జానకి కోరారు.

# రోగిని చూసేదా..సిగ్నల్ వెతుక్కునేదా?

**చింతూరు సబ్‌డివిజన్ పరిధిలో డాక్టర్ల దుస్థితి**

**అడవి దారుల్లో అంబులెన్సులే కష్టం... ఆన్లైన్ రికార్డులా?**

**నెట్వర్క్ లేని చోట ఆన్లైన్ ఆదేశాల అమలు సాధ్యమా?**

**మారుమూల పల్లెల్లో ఈ--హెల్త్ రికార్డ్ వైద్యులకు శిక్షలా మారిందా?**



**చింతూరు , ఫిబ్రవరి 6 (మనం న్యూస్):** రాష్ట్ర ప్రభుత్వం ఆరోగ్య రంగంలో పారదర్శకత, సమర్థవంతమైన సేవల లక్ష్యంతో ఎలక్ట్రానిక్ హెల్త్ రికార్డ్ (ఈ--హెచ్ఆర్) విధానాన్ని అమలు చేయాలని ఉత్తర్వులు జారీ చేసింది. అయితే ఈ నిర్ణయం చింతూరు సబ్‌డివిజన్ పరిధిలోని మారుమూల గ్రామాల ఆరోగ్య కేంద్రాల్లో తీవ్ర ఇబ్బందులకు గురిచేస్తోంది. ప్రాంతం మొత్తం దట్ట మైనఅటవీ, మారుమూల పల్లెలు, కొండ ప్రాంతాలతో కూడినదిగా ఉండటంతో బిఎస్ఎన్ఎల్ నెట్వర్క్ తప్ప ఇతర నెట్వర్క్‌లు పనిచేయని పరిస్థితి నెలకొంది. అదీ కాకుండా చాలా చోట్ల 4జీ పూర్తిగా అందుబాటులో లేక, కేవలం 3జీ నెట్వర్క్ మాత్రమే పనిచేస్తోంది. కొన్నిచోట్ల అది కూడా స్థిరంగా ఉండడం లేదు. నెట్వర్క్ పది నిమిషాలు వస్తే, గంటల తరబడి పూర్తిగా డౌన్ అవుతున్న పరిస్థితి ఇది.ఈ పరిస్థితుల్లో ఒక్క రోగి హెల్త్ రికార్డును ఆన్లైన్‌లో నమోదు చేయడానికి 30 నిమిషాల నుంచి గంట వరకు సమయం పడుతోంది. ఇక ఒకరోజు ఇన్‌పేషెంట్ల పూర్తి వివరాలను సర్వర్‌లో నిక్షిప్తం చేయాలంటే ఎంత సమయం పడుతుందో ఊహించుకోవచ్చు.

పోలవరం జిల్లాలోని అన్ని పిహెచ్‌సీలు, ఆరోగ్య ఉప కేంద్రాలు పూర్తిగా మారుమూల అటవీ ప్రాంతాల్లోనే ఉండటం గమనార్హం. ఇలాంటి ప్రాంతాల్లో ఇంటర్నెట్ సదుపాయం లేకపోయినా, కనీసం 40 మంది రోగుల డేటాను తప్పనిసరిగా సర్వర్‌లో అప్లోడ్ చేయాలంటూ ఆదేశాలు ఇవ్వడం వైద్యులను తీవ్ర మానసిక ఒత్తిడికి గురిచేస్తోంది.ఇదిలా ఉండగా,"40 మంది రోగుల పూర్తి వివరాలను నిర్దేశిత సర్వర్‌లో ఆన్లైన్ చేయకపోతే గుర్తింపు ఉండదు, బ్లాక్‌లిస్ట్‌లో పెడతాం" అంటూ ఉన్నతాధికారులు హెచ్చరిస్తున్నారనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. ఇది క్షేత్రస్థాయి వాస్తవాలను పూర్తిగా విస్మరించిన నిర్ణయంగా పలువురు భావిస్తున్నారు.నెట్వర్క్ లేని ప్రాంతాల్లో, ఇంటర్నెట్ సౌకర్యం లేని పరిస్థితుల్లో ప్రాణాలను కాపాడాలా? లేక ముందుగా డేటా ఎంట్రీ చేయాలా? అన్న అయోమయంలో వైద్యులు తీవ్ర మానసిక వేదన అనుభవిస్తున్న పరిస్థితి నెలకొంది. అటవీ ప్రాంతాల్లో రోగిని ఆసుపత్రికి చేర్చడమే కష్టమైన వేళ, ఆన్లైన్ రికార్డుల పేరుతో అదనపు భారాన్ని మోపడం ఎంతవరకు సమంజసం అనే ప్రశ్న తలెత్తుతోంది.

గ్రామీణ ప్రాంతాల్లో సేవలందిస్తూ మంచి పేరు సంపాదించిన వైద్యుల ప్రతిభను, కేవలం ఆన్లైన్ డేటా పేరుతో ప్రశ్నించడం, వారి సమయాన్ని వృథా చేయడం వల్ల పేద, గిరిజన ప్రజలకు సరైన వైద్యం అందడం మరింత కష్టమవుతోంది.

ప్రజల ప్రాణాలే ప్రధానమా?

లేక సర్వర్‌లో అప్లోడ్ అయ్యే డేటానే ముఖ్యమా?

అనే ప్రశ్న ఇప్పుడు చింతూరు సబ్‌డివిజన్ అంతటా గట్టిగా వినిపిస్తోంది.కనీసం నెట్వర్క్ సదుపాయం పూర్తిగా మెరుగుపడే వరకు,లేదా ఈ మారుమూల ప్రాంతాలను పూర్తి ఆన్లైన్ విధానం నుంచి మినహాయించేలా ప్రత్యేక మార్గదర్శకాలు రూపొందించే బాధ్యత ఉన్నతాధికారులదే అని వైద్యులు, స్థానిక ప్రజలు కోరుతున్నారు. క్షేత్రస్థాయి వాస్తవాలను పరిగణలోకి తీసుకోకుండా విధానాలు అమలు చేస్తే,దాని భారాన్ని మోయాల్సింది వైద్యులే కాదు.చివరికి నష్టపోయేది పేద గిరిజన ప్రజలే అన్న ఆందోళన వ్యక్తమవుతోంది.ఎప్పటికైనా వైద్యం అందించే వైద్యాధికారుల వైద్య విజ్ఞానాన్ని మాత్రమే ఉపయోగించుకోవాలని,ఆన్లైన్ పేరుతో వారిని అనవసర ఇబ్బందులకు గురి చేయొద్దనిఈ ప్రాంత ప్రజలు ప్రభుత్వాన్ని కోరుతున్నారు.

# ఇంటి పన్ను వసూలులో బంటుపల్లి పంచాయతీ టాప్..!!

**--కార్యదర్శి షేక్ షమ్ము**



**ఆనందపురం. మనం న్యూస్. ఫిబ్రవరి 6 :** ఆనందపురం మండలం బంటుపల్లి గ్రామపంచాయతీలో శుక్రవారం నాటికి నూటికి నూరు శాతం ఇంటి పన్ను వసూలు చేయడం జరిగిందని గ్రామ పంచాయితీ కార్యదర్శి షేక్ షమ్ము తెలిపారు. ఇప్పటివరకు 9 లక్షల 79 వేల 725 రూపాయలు పన్ను వసూలు చేయడం జరిగిందని గత 12 సంవత్సరాల కాలం నుండి పెండింగ్లో ఉన్న బకాయిని కలిపి మొత్తంగా ఇప్పటివరకు వసూలు చేశామని అలాగే నాన్ టాక్స్ నుండి 4400 రూపాయలు, 14 షాపులకు పన్నులు వేసినట్లు పంచాయతీ పరిధిలో 536 అసెస్మెంట్ నెంబర్లు నుండి నూటికి నూరు శాతం వసూలు చేయడం జరిగిందని ఈ ఇంటి పన్ను వసూలు చేయడంలో భాగస్వాములైన పంచాయతీ గ్రామ ప్రజలకు కృతజ్ఞతలు తెలిపారు. పంచాయతీలో ఏ సమస్య ఉన్న నేరుగా తెలపాలని ఈ సందర్భంగా కార్యదర్శి పేర్కొన్నారు. అయితే ఆనందపురం మండలంలో 26 పంచాయతీలు ఉన్నాయి. అయితే మొట్టమొదటిసారిగా బంటుపల్లి గ్రామపంచాయతీ శత శాతం , తర్వాత స్థానాల్లో భీమన్న దొరపాలెం, పంచాయతీలు పన్నులు వసూలు చేయడం గమనార్హం. అయితే కార్యదర్శి కృషి కి ఆమెను పలువురు అభినందించారు.

# గోవాడ సుగర్స్ లో రైతులు, కార్మికులకు బకాయిలు తక్షణమే చెల్లించాలి ఏ.పి.చెరకు రైతు సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు వేచలపు వెంకటరమణ (కాసుబాబు)

**- ఆందోళన కు దిగిన కార్మిక, కర్షక, ప్రజా సంఘాలు**

# కూటమి కొత్త డ్రామా ఎన్నాళ్లు..?

**చోడవరం : మనం. ప్రతినిధి ఫిబ్రవరి 06:** గోవాడ సుగర్స్‌లో చెరకు రైతులు, కార్మికులకు పాత బకాయిలు తక్షణమే చెల్లించాల్సిందిగా ఏ.పీ చెరుకు రైతు సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు వేచ లపు వెంకటరమణ (కాసుబాబు)డిమాండ్ చేశారు. ఈ మేరకు ఫ్యాక్టరీ గేటు వద్ద శుక్రవారం బకాయిలు చెల్లింపులు కోసం కార్మికులు, కర్షకులు, రైతుకూలీ, ప్రజా సంఘాలతో కలసి ఆందోళన చేపట్టారు. ఈ మేరకు చెరకు రైతు సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు వేచలపు వెంకట రమణ మాట్లాడుతూ కూటమి పాలనలో చోడవరం టిడిపి ఎమ్మెల్యే కె.ఎస్.ఎన్.ఎస్.రాజు ఆధ్వర్యంలో కార్మికులు, చెరకు రైతులను మోసం చేసేందుకు మరో కొత్త డ్రామాకు తెర లేపారని అన్నారు. బకాయిలు చెల్లింపులు, ఫ్యాక్టరీలో క్రషింగ్ ప్రారంభించాలని కోరుతూ 23 రోజులుగా కార్మిక, కర్షక, ప్రజాసంఘాలు, అఖిల పక్షాలు చేపట్టిన నిరసన దీక్షలను,జనవరి 24న చోడవరం, మాడుగుల ఎమ్మెల్యేలు రైతాంగానికి కార్మికులకు బకాయిల చెల్లింపులకు హామీలు ఇచ్చి రెండు వారాలు దాటుతున్నను ఎమ్మెల్యేల హామీల్లో ఎటువంటి స్పందన లేదని తెలిపారు. పాత బకాయిలు చెల్లింపులు కోసం 23 రోజులుగా పస్తులతో కార్మికులు రైతు సంఘాలు అఖిలపక్షాల ఆధ్వర్యంలో చేపట్టిన నిరసనలను ... ఎమ్మెల్యేల అద్భుతమైన నటన చాతుర్యంతో నిరసనల ను తప్పుదోవ పట్టించారని ఆరోపిస్తున్నారు. ఫ్యాక్టరీ యాజమాన్యం నుండి రైతుల, కార్మికుల బకాయిల కోసం రాష్ట్ర ఆర్థిక శాఖ వద్ద పెట్టిన నివేదికను రాష్ట్ర ప్రభుత్వం తక్షణమే ఆమోదింప జేసి, బకాయిలు చెల్లించేందుకు, ఫ్యాక్టరీకు అభివృద్ధి బాటలో నడిపిస్తామని, పూర్వ వైభవం తీసుకొస్తామని చోడవరం, మాడుగుల ఎమ్మెల్యేలు మరో మారు నమ్మ పలికారు.రైతు, కార్మిక సంఘాలు, అఖిల పక్షాలు ఆధ్వర్యంలో ఫ్యాక్టరీ వద్ద చేస్తున్న నిరసనలతో కూటమి ప్రభుత్వం బలహీన పడ వచ్చుననే స్పష్టమైన సంకేతాలతో ప్రతిపక్ష పార్టీలు దీక్షా శిబిరాలకు చేరకుండా జాగ్రత్త పడ్డారనే విమర్శలు ఉన్నాయి. నిరశన దీక్షల్లో చివరి రోజున (జనవరి 24) మానవహారం చేయకుండా ఎమ్మెల్యేలు కొత్త డ్రామాలు అద్భుతంగా ఆడారని అన్నారు. ఆరుగాలం కుటుంబ సభ్యులతో కష్టించి పండించి, ఫ్యాక్టరీకు గత ఏడాది సరఫరా చేసిన చెరుకు సొమ్ము బకాయిలు, సహచర కార్మికులకు జీతభత్యాల బకాయిలు చెల్లింపుల్లో అడ్డుపుల్లలు వేస్తున్న ఇంటి దొంగలు పందికొక్కుల్లా మేస్తున్నారని, దీనిపై తక్షణమే సింగిల్ జడ్జితో విచారణ చేపట్టాలని సిపిఐ, సిపిఎం, కార్మిక, రైతు సంఘాలు, అఖిలపక్షాలు డిమాండ్ చేస్తున్నాయి. ఇప్పటికే రైతులు, కార్మికులు సంవత్సరకాలం నుండి పాత అప్పులు తీర్చలేక కొత్త అప్పులు పుట్టక తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని, ఎమ్మెల్యే హామీలు కేవలం మాటలకే పరిమితం కాకుండా ఉండాలని, రాష్ట్ర ప్రభుత్వం ఫ్యాక్టరీ యాజమాన్యం నివేదిక త్వరగా ఆమోదించాలని, కాలయాపన చేయరాదని విజ్ఞప్తి చేశారు. అలాగే ఫ్యాక్టరీ వచ్చే సంవత్సరం కొనసాగించడం విషయమై, పంచదారకు మార్కెట్ లేదని, నష్టాలు వస్తున్నాయని, అందరితో చర్చించి నిర్ణయం తీసుకుంటామని ఎమ్మెల్యే చెప్పడం హాస్యాస్పదం కారాదని, ఈ ప్రాంతంలో మరొక ప్రత్యామ్నాయ



పంటలు లాభదాయకంగా లేదని, ఫ్యాక్టరీని కొనసాగిస్తూనే, డిస్టలరీ/ఇథనాల్ ప్లాంట్‌లు అనుబంధంగా ఏర్పాటు చేసేందుకు ప్రయత్నించాలని, దానికోసం ఫ్యాక్టరీ మరమ్మతులకు, పునః ప్రారంభించడానికి సుమారు 60 కోట్లు రూపాయలు నిధులు కేటాయించాలని, రైతులకు, కార్మికులకు ఫ్యాక్టరీ కొనసాగుతుందనే భరోసా కల్పించాలని కోరారు . గోవాడ సుగర్ ఫ్యాక్టరీ పరిధిలోని చోడవరం ,మాడుగుల, నర్సీపట్నం నియోజకవర్గాల్లోని లక్షలాదిమంది రైతులు, కూలీలు, కార్మికులు, వివిధ వర్గాల ప్రజలకు జీవనోపాధి కల్పిస్తుంది కనుక ఎట్టి పరిస్థితుల్లోనూ ఫ్యాక్టరీని కొనసాగించాలంటూ డిమాండ్ చేశారు. ఈ మేరకు ఫ్యాక్టరీ ఎండి వెంకటేశ్వరరావుకు వినతిపత్రం అందజేశారు. వినతిపత్రం అందజేసిన వారిలో ఫ్యాక్టరీ కార్మిక సంఘం నాయకుడు శరగడం రామునాయుడు, ఏపీ రైతు కూలీ సంఘం అధ్యక్షుడు కోన మోహన రావు, నందారపు భాస్కరరావు, పొట్నూరు అప్పలరాజు, నడింపల్లి ప్రసాద్, వేగి రామకృష్ణ తదితరులు.

# ఉపాధ్యాయుని ఉదారత.!
# ఆ బడికి తీరిన వసతి కొరత.!









**ముంచంగిపుట్టు మనం ప్రతినిధి :** ఉపాధ్యాయుని చొరవ, తల్లిదండ్రుల ప్రోత్సాహం వెరసి ఆ బడి రూపురేఖలను మార్చింది .అల్లూరిసీతా రామరాజు (పాడేరు) జిల్లా ముంచంగిపుట్టు మండలం మల్లెపొదరు పాఠశాల ఒకప్పుడు అధ్వాన్నంగా ఉండేది. కడప జిల్లా కు చెందిన ఎంటిఎస్ ఉపాధ్యాయుడు కొండారెడ్డి ఈ పాఠశాల కు కొత్త గా బదిలీ పై వచ్చారు.బడి దుస్థితి కి చలించిపోయారు.పాత భవనం ఉన్నా పైకప్పు శిధిలావస్థకు చేరడంతో పిల్లలకు నిలువ నీడ కరువైంది.గోడలు నాచుపట్టి అసహ్యంగా తయారయ్యాయి.చెట్లు నీడే విద్యార్థులకు తరగతి గదైంది.ఏమాత్రం వర్షం వచ్చినా పిల్లలు ఇంటికే పరిమితమయ్యేవారు. ఇక్కడి పాఠశాల గతిని మార్చాలని స్థానిక ఉపాధ్యాయుడు కొండారెడ్డి సంకల్పించారు.తట్టిందే తడువుగా కొంత మొత్తం సొంత నిధులను వెచ్చించారు.రు.పదిహేను వేలుతో ఇనుప రేకులను కొనుగోలు చేసారు.శిధిలమైన పైకప్పు రేకులను పూర్తిగా తొలగించారు.కొత్త రూఫ్ ను ఏర్పాటు చేశారు.గోడలకు వెల్ల వేయించారు.దీంతో అక్కడి సరస్వతీ నిలయం రూపురేఖలే మారిపోయాయి.రంగులుతో భవనం కళకళలాడు తోంది.ప్రస్తుతం విద్యార్థులు ఈ భవనం లోనే చదువులు కొన సాగిస్తున్నారు.బడి వాతావరణం పూర్తిగా ఆహ్లాదకరంగా మారడంతో పిల్లలు కూడా మురిసిపోతున్నారు.ఆటపాటలతోఆనందంగా గెంతులు వేస్తున్నారు.గ్రామస్తులు సైతం ఫిదా అవుతున్నారు.ప్రస్తుతం పాఠశాల లో పదిహేను మంది పిల్లలు ఉన్నారు.స్థానిక రంగబయలు సర్పంచ్ ధనియా రంగన్న, విద్యా కమిటి ఛైర్మన్ గొల్లోరి మల్లి , స్థానిక భాషావలంటీర్ రాజేంద్ర నాధ్, పిల్లల తల్లిదండ్రులు దాత కొండారెడ్డి మాష్టారు సేవలను అభినందిస్తున్నారు.

# కిరంబో గ్రామానికి రోడ్డు మంజూరు చేయాలి




**ముంచంగి పుట్టు మనం ప్రతినిధి** అల్లూరి సీతారామరాజు జిల్లా, ముంచింగి పుట్టు మండలం, వన గుమ్మ పంచాయతీ, కిరంబో గ్రామానికి రోడ్డు మంజూరు చేయాలనీ సిపిఎం పార్టీ మండల నేత, కె శంకర్ రావు, ఆధ్వర్యంలో పాడేరు, ఐటిడిఏ ప్రజా వేదిక స్పందన కార్యక్రమంలో వినతి పత్రం అందజేశారు, అనంతరం వారు మాట్లాడుతూ గ్రామానికి రోడ్డు సౌకర్యం లేకపోవడంతో వర్షా కాలంలో, అత్యవసర అంబులెన్స్ రావడానికి, వైద్యం కి వెళ్లాలంటే చాలా అవస్థలు ఎదుర్కోవలసి వస్తుందనీ, గ్రామంలో పి వి టి జి కోదు ఫోర్జ వెనకబడిన కులాలకు చెందిన 45 కుటుంబాలు జీవనం కొనసాగిస్తున్నాయని, అనేకసార్లు పాడేరు ప్రజావేదిక స్పందన కార్యక్రమంలో దరఖాస్తు ఇచ్చిన, రోడ్డు సమస్య పరిష్కారం కాలేదనీ, ఇప్పటికైనా కూటమి ప్రభుత్వం స్పందించి, కిరంబో గ్రామానికి, రోడ్డు సౌకర్యం కల్పించాలని కోరారు.ఈ కార్యక్రమంలో, పీసా కార్యదర్శి, పాంగి సింగురు, పాంగిరాందాస్, పాంగి సాయి కుమార్ పాల్గొన్నారు.

# రహదారుల సమస్య పరిష్కారంకోసం మరో ఉద్యమం.

## సీపీఎం జిల్లాకార్యదర్శి బొప్పెన కిరణ్.



**.రాజవొమ్మంగి మనం న్యూస్ :** రాజవొమ్మంగి మండలంలో రహదారుల సమస్య పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ రాజవొమ్మంగి మండలంలో త్వరలో మరో ఉద్యమం చేపట్టనున్నట్లు సీపీఎం రంపచోడవరం. పోలవరం జిల్లా కార్యదర్శి బొప్పెన కిరణ్ శుక్రవారం అన్నారు. శుక్రవారం మండలంలోని దుర్గానర్ గ్రామంలో సీపీఎం మండల ముఖ్య కార్యకర్తలు,మండల కమిటీ సభ్యులు సమావేశం పార్టీ మండల కమిటీ సభ్యులు జర్తా రాజు అధ్యక్షత జరిగింది. ఈ సమావేశానికి హాజరైన పార్టీ జిల్లా కార్యదర్శి కిరణ్ మాట్లాడుతూ. గతంలో రహదారులు నిర్మించాలంటూ ఆదివాసీ గిరిజన సంఘం రాష్ట్ర అధ్యక్షులు లోతా రామారావు ఆధ్వర్యంలో గిరిజనులు స్థానిక ఎంపీడీవో కార్యాలయం ముట్టడించిన నేపథ్యంలో ఆయా గ్రామాల గిరిజనులతో చర్చలు జరిపి సమస్య పరిష్కారం అయ్యేలా కృషి చేస్తామని గిరిజన సంక్షేమ శాఖ ఉన్నతాధికారులు హామీయిచ్చారు. ఎమ్మార్వో కార్యాలయంలో అర్ధాంతరంగా నిలిచిపోయిన రహదారుల గ్రామాల గిరిజనులతో అలాగే గిరిజనసంఘం నాయకులతో చర్చలు జరిపారు.ఆగిన రహదార్లు నిర్మాణానికి తక్షణ చర్యలు చేపడుతున్నట్లు అధికారులు ప్రకటించారని తెలిపారు. రాజవొమ్మంగి నుండి బొరుగుపల్లి వెళ్లే 6 కిలోమీటర్ల రహదారి రూ 2.5 కోట్లతో బీటీ రహదారి,అమ్మిరేకుల నుండి కిమ్మలిగడ్డ 5.5 కిలోమీటర్ల రహదారి రూ3.5కోట్లతో, డి మల్లవరం కిలోమీటర్ రహదారికి రూ1 కోటి బిటి రహదారి,కింద్ర నుండి ముంజవరప్పాడు పాడు వెళ్లే 3.5 కిలోమీటర్ల రహదారి 4 కోట్లతో బీటీ రహదారి, లోదొడ్డి నుండి పాకవెల్తి రెండు కిలోమీటర్ల రహదారి రూ1 కోటి తో బీటి రహదారి నిర్మాణం చేపట్టనున్నట్లు గిరిజన సంక్షేమ శాఖ ఈఈ ఐ శ్రీనివాసు వెల్లడించారని తెలిపారు. వీటిని డిసెంబర్ 2025 నాటికి పూర్తిచేసేలా చర్యలు చేపడతామని హామీ ఇచ్చినప్పటికీ వాటిలో మంజువరపాడు రహదారి ఒకటే పూర్తి అయిందని తెలిపారు. నేటికీ రహదార్లు హామీ అమలు కాలేదన్నారు. ఈ నేపథ్యంలో పోరాటమే శరణ్యం అన్నారు.త్వరలో ఉద్యమం తేదీ ప్రకటించనున్నట్లు తెలిపారు.అలాగే గ్రామాల్లో నెలకొన్న స్థానిక సమస్యలపై సిపిఎం నాయకులు పోరాటానికి సిద్ధం కావాలన్నారు. ప్రధానంగా రహదారులు, తాగునీరు,విద్యుత్తు,వైద్యం వంటివి ఉన్నాయని,వాటితో పాటు పింఛన్లు,పెరిగిన విద్యుత్ ఛార్జీలు,పెరిగిన నిత్యవసర సరుకులు ధరలు వంటి సమస్యలపై గ్రామస్తులను సమీకరించి ఆందోళనలు చేపట్టాలని పిలుపునిచ్చారు. అనంతరం భవిష్యత్తు కార్యాచరణ పై చర్చించారు.అలాగే ఈ నెల 12న కార్మికుల సమస్యల పరిష్కారానికి కేంద్ర కార్మిక సంఘాలు తలపెట్టిన దేశవ్యాప్తం సార్వత్రిక సమ్మెను విజయవంతం చేయాలని పెద్ద సంఖ్యలో కార్మికులు పాల్గొనాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో గిరిజన సంఘ రాష్ట్ర అధ్యక్షులు లోతా రామారావు, మండల కార్యదర్శి కొండ్ల సూరిబాబు. పార్టీ మండల నాయకులు టి శ్రీను,పి రామరాజు,పి రాంబాబు,పి పాపారావు తదితరులు పాల్గొన్నారు.

# దేశవ్యాప్త కార్మికుల సమ్మె విజయవంతం చేయండి



**ముంచంగిపుట్టు మనం ప్రతినిధి** అల్లూరి సీతారామరాజు జిల్లా ముంచింగి పుట్టు మండలం లో, అంగనవాడిలతో, సిఐటియు మండల కార్యదర్శి, కె శంకర్ రావు , అధ్వరం లో సిఐటియు ఆల్ ఇండియా కమిటీ పిలుపు భాగంగా ఈనెల 12 న దేశవ్యాప్త కార్మికుల సమ్మె జయప్రదం చేయాలని, కార్మికులకు హక్కులు 29 చట్టాలు పటిష్టంగా అమలు చేయాలని, కార్మిక సంఘాల గొంతు నొక్కే నాలుగు నల్ల చట్టాలను వ్యతిరేకంగా ఐక్య ఉద్యమాలు చేయాలని కార్మికులను అనుకూలమైన చట్టాలు అమలు చేయాలని కనీస వేతనం ఉపాధి హామీ చట్టాలు నిర్వీర్యం చేస్తే సహించేది లేదని కేంద్ర ప్రభుత్వానికి డిమాండ్ చేస్తూ, 12న సమ్మెకి సంబంధించిన కంపత్రలతో నిరసన వ్యక్తం చేశారు. ఈ కార్యక్ర మంలో, అంగనవాడి యూనియన్, కార్యదర్శి, ఎస్ ఈశ్వరి, అధ్యక్ష, వి గంగాభవాని, ఆర్ గంగాభవాన్ని, కె అమ్మాజీ పాల్గొన్నారు.

## సైబర్ భద్రతపై అవగాహన సదస్సు నిర్వహించిన సిపి

1వ పేజి తరువాయి


ఆతిథ్యాన్ని అందించిన డబ్ల్యూఎన్ఎస్ లోకేషన్ హెడ్ మిస్టర్ ఆర్.ఎల్. నారాయణకి వారి నాయకత్వ బృందానికి విసి ఎస్.సి తన హృదయ పూర్వక కృతజ్ఞతలు తెలియజేసింది. పరిశ్రమలు విద్యాసంస్థల సహకారంతో సైబర్-సురక్షితమైనదృఢమైన సమాజాన్ని నిర్మించడానికి విశాఖపట్నం సిటీ సెక్యూరిటీ కౌన్సిల్ నిరంతరం కృషి చేస్తోందన్నారు.

# మానవత్వం చాటుకున్న మజ్జి



వికలాంగుడైన ప్రసాద్ తిరుపతి లో కొలువైన శ్రీ వెంకటేశ్వర స్వామి వారిని దర్శించుకొను నిమిత్తం ఇచ్చాపురం నుంచి సైకిల్ ను తొక్కుకుంటూ రోడ్డు ప్రయాణం చేస్తూ శుక్రవారం ఆనందపురం యంపిడివో కార్యాలయం వద్ద సేద దీరుతున్న సమయంలో అతనని చూసిన ఆనందపురం యంపిపి ప్రతినిది మజ్జి వెంకట్రావు చలించిపోయారు. అతనితో కాసేపు సంభాషించి ఆరా తీయగా తన దీన పరిస్థితి ని మజ్జి వెంకట్రావు కు చెప్పుకోవడం తో అతని దీనస్థితికి జాలిపడి మజ్జి వెంకట్రావు ప్రయాణ ఖర్చులు నిమిత్తం కొంత నగదును అందజేశారు. అంతేగాకుండా మార్గ మధ్యంలో ఎలాంటి అవసరం ఎదురైన తనకు కాల్ చేయాలని యంపిపి తన చరవాణి నెంబర్ ఇచ్చారు.తనకి ఆర్థిక సహాయం అందించిన మజ్జి వెంకట్రావు కి ప్రసాద్ సంతోషంతో దన్యవాదాలు తెలిపారు.అక్కడ ఉన్న పలువురు మజ్జి వెంకట్రావు మంచి మనసును కొనియాడారు.

## ఇంగ్లీష్ ఒలింపియాడ్ పరీక్షల్లో సత్తా చాటిన శ్రావ్యశ్రీ



**పాయకరావుపేట, మనం ప్రతినిధి ఫిబ్రవరి 6 :** మన సంస్కృతి ఆధ్వర్యంలో ఈ నెల 21 న నిర్వహించిన రాష్ట్రస్థాయి ఇంగ్లీష్ ఒలింపియాడ్ పరీక్షల్లో శుక్రవారం ప్రకటించిన ఫలితాల్లో తుని సిద్ధార్థ హై స్కూల్ విద్యార్థిని పి శ్రావ్య శ్రీ రాష్ట్రస్థాయి ప్రథమ ర్యాంక్ సాధించింది. ఈ సందర్భంగా విద్యార్థిని శ్రావ్య శ్రీని సిద్ధార్థ విద్యా సంస్థల వ్యవస్థాపకులు డాక్టర్ కె వి దుర్గదాస్, సెక్రటరీ & కరస్పాండెంట్ నాగబాబు, అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ నారాయణ మూర్తి, ప్రధానోపాధ్యాయులు శ్రీనివాస్, ఉపాధ్యాయ బృందం అభినందించారు.

# పాఠశాలల దుస్థితిపై జీఎస్‌యు నేతల ఆందోళన

## భవనాలు లేక రేకుల షెడ్లలో చదువులు - పెరుగుతున్న డ్రాపౌట్లు

**చింతపల్లి,మనం ప్రతినిధి ఫిబ్రవరి 6 :** అల్లూరి సీతారామరాజు జిల్లా చింతపల్లి మండలంలో అనేక ప్రాథమిక పాఠశాలలు మౌలిక సదుపాయాల లేమితో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నాయని గిరిజన విద్యార్థి సంఘం (జి ఎస్ యు) నాయకులు ఆందోళన వ్యక్తం చేశారు. ఈ మేరకు జిల్లా ప్రధాన కార్యదర్శి బూడిదే మాధవరావు, డివిజన్ అధ్యక్షులు మణుగూరు బాబూజీ గురువారం పలు పాఠశాలలను సందర్శించారు. ఈ సందర్భంగా బూడిదే మాధవరావు మాట్లాడుతూ, జిల్లా వ్యాప్తంగా అనేక పాఠశాలల్లో సరైన భవనాలు లేకపోవడం వల్ల ఆదివాసీ విద్యార్థులు చదువుకు దూరమవుతూ, ప్రతి సంవత్సరం డ్రాపౌట్ సంఖ్య పెరుగుతోందని ఆవేదన వ్యక్తం చేశారు. మండలంలోని తమ్మంగుల పంచాయితీ లక్ష్మీపురం ఎంపీపీ పాఠశాలను సందర్శించగా, అక్కడ 26 మంది విద్యార్థులు, ఇద్దరు ఉపాధ్యాయులు ఉన్నప్పటికీ ఒక ఉపాధ్యాయురాలు నిరంతరం విధులకు హాజరుకావడం లేదని తెలిపారు. దీంతో ఒక వాలంటీర్ ద్వారా పాఠాలు చెప్పిస్తున్న పరిస్థితి నెలకొని ఉందన్నారు. అలాగే గసాయిగొంది ఎంపీపీ పాఠశాలలో 36 మంది విద్యార్థులు ఉన్నప్పటికీ పాఠశాల భవనం రేకులు పూర్తిగా పాడై వర్షం పడిన ప్రతిసారి తరగతి గదులు నీటితో నిండిపోతున్నాయని పేర్కొన్నారు. అక్కడ మరుగుదొడ్లు, తాగునీటి సదుపాయం వంటి కనీస వసతులు కూడా లేవని తెలిపారు. కుడుముసారి పంచాయితీ గొప్పుగుడిసే ఎంపీపీ పాఠశాలలో 41 మంది విద్యార్థులు చదువుకుంటుండగా, సరైన భవనం లేక రేకుల షెడ్‌లోనే తరగతులు నిర్వహిస్తున్నారని తెలిపారు. ఈ పాఠశాల భవనం నిర్మాణం మొదటి దశ పిల్లర్ల దగ్గరే నిలిచిపోయిందని, చుట్టుపక్కల రెండు గ్రామాల నుంచి వచ్చే విద్యార్థులు అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని పేర్కొన్నారు. అదేవిధంగా కుడుముసారి పంచాయితీ గొర్రెలమెట్ట ఎంపీపీ పాఠశాలలో 46 మంది విద్యార్థులు ఉన్నారని, నాలుగు గ్రామాల నుంచి పిల్లలు వస్తున్నప్పటికీ కూర్చోవడానికి కూడా సరైన భవనం లేక తాత్కాలిక రేకుల షెడ్‌లోనే పాఠాలు నిర్వహిస్తున్నారని తెలిపారు. ఉపాధ్యాయులు క్రమం తప్పకుండా విధులకు హాజరై పాఠాలు చెబుతున్నప్పటికీ, భవనాల లేమి వల్ల విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని తల్లిదండ్రులు వాపోయారు. ఈ సందర్భంగా జీఎస్‌యు డివిజన్ అధ్యక్షులు మణుగూరు బాబూజీ మాట్లాడుతూ, నాడు–నేడు కార్యక్రమం కింద అనేక పాఠశాల భవనాలు మధ్యలోనే ఆగిపోయి ఆదివాసీ విద్యార్థులు తీవ్రంగా నష్టపోతున్నారని అన్నారు. అల్లూరి జిల్లా కలెక్టర్, ఐటీడీఏ పీవో స్పందించి పూర్తి స్థాయి నివేదిక సిద్ధం చేసి ప్రభుత్వానికి పంపాలని, పూర్తిగా భవనాలు లేని చోట





కనీసం తాత్కాలిక రేకుల షెడ్లు అయినా నిర్మించి ప్రాథమిక విద్యను మెరుగుపర్చాలని డిమాండ్ చేశారు. అలాగే 2025 డీఎస్సీ ద్వారా నియమితులైన కొందరు ఉపాధ్యాయులు సరైన వసతులు లేకపోవడం తదితర కారణాలతో ప్రతిరోజూ విధులకు హాజరు కావడం లేదని తెలిపారు. దీనిపై మండల విద్యాశాఖ అధికారులకు సమాచారం అందజేస్తున్నట్లు చెప్పారు. మారుమూల గ్రామాల్లో గతంలో నెట్‌వర్క్ లేమితో ముఖహాజరు పాఠశాలల బయట పడుతుండేదని, ప్రస్తుతం అన్ని ప్రాంతాల్లో సిగ్నల్ అందుబాటులో ఉన్నందున పాఠశాలలలోనే ముఖహాజరు విధానాన్ని కఠినంగా అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో గిరిజన విద్యార్థి సంఘం నాయకులు, వివిధ గ్రామాల విద్యార్థుల తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

# 20 పాయింట్ల కార్యక్రమంపై జిల్లాస్థాయి సమీక్ష

### -జిల్లా కలెక్టర్ ఎం.ఎన్. హరేంధిర ప్రసాద్



**విశాఖపట్నం మనం ఉత్తరాంధ్ర ప్రాంతీయ ప్రత్యేక ప్రతినిధి :** కేంద్ర ప్రాయోజిత పథకాలు సమర్థవంతంగా అమలు, 20 పాయింట్ల కార్యక్రమం అమలుపై జిల్లా స్థాయి సమీక్ష సమావేశాన్ని ఫిబ్రవరి 6న మధ్యాహ్నం 2.30 గంటలకు జిల్లా పరిషత్ సమావేశ మందిరంలో నిర్వహిస్తున్నట్లు జిల్లా కలెక్టర్ ఎం.ఎన్. హరేంధిర ప్రసాద్ తెలిపారు. 20 పాయింట్ల కార్యక్రమ చైర్మన్ లంకా దినకర్ భాగస్వామ్యమై వివిధ అంశాలపై సమీక్షిస్తారని పేర్కొన్నారు. ఆరోగ్యం, విద్య, తాగునీరు, మౌలిక వసతులు, ఇంధన రంగాలకు సంబంధించిన కేంద్ర పథకాల అమలు పురోగతిని ఈ సమావేశంలో సమగ్రంగా సమీక్షించనున్నట్లు తెలిపారు. ఆరోగ్యం, విద్య శాఖల ప్రత్యేక పథకాల అమలు, అమృత్ పథకం, జల్ జీవన్ మిషన్, పీఎం సూర్య ఘర్, పీఎం కుసుమ్ పథకాల పురోగతి పై శాఖల వారీగా చర్చ ఉంటుందన్నారు. సంబంధిత శాఖల జిల్లా అధికారులు, విభాగాధిపతులు తమ శాఖలకు సంబంధించిన తాజా వివరాలు, నివేదికలను సిద్ధం చేసుకొని ఉండాలని జిల్లా కలెక్టర్ ప్రకటన ద్వారా ఆదేశించారు.

# దేశభక్తి, తీరప్రాంత భద్రత, పర్యావరణ పరిరక్షణ ధ్యేయంగా సైక్లథాన్

### - ఎస్పీ ఎ.ఆర్.దామోదర్




**విజయనగరం మనం ఉత్తరాంధ్ర ప్రాంతీయ ప్రత్యేక ప్రతినిధి**
దేశభక్తి, తీరప్రాంత భద్రత, పర్యావరణ పరిరక్షణ పట్ల ప్రజల్లో అవగాహన కల్పించుటే ధ్యేయంగా సెంట్రల్ ఇండస్ట్రియల్ సెక్యూరిటీ ఫోర్సు (సి.ఐ.ఎస్.ఎఫ్) రెండు బృందాలుగా ఏర్పడి దేశంలోని తీరప్రాంతం వెంబడి సైక్లథాన్ నిర్వహిస్తున్నట్లుగా జిల్లా ఎస్పీ ఎ.ఆర్. దామోదర్ తెలిపారు. వీటిలో ఒక బృందం నేడు జిల్లాలోని తీర ప్రాంతంలో ప్రవేసించడంతో జిల్లా ఎస్పీ ఎ.ఆర్.దామోదర్ ఇతర పోలీసు అధికారులు, సిబ్బంది ఘనంగా స్వాగతం పలికారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ ఎ.ఆర్.దామోదర్ మాటాడుతూ - దేశ భద్రతా బలగాలైన సెంట్రల్ ఇండస్ట్రియల్ సెక్యూరిటీ ఫోర్సు ఆధ్వర్యంలో 'వందేమాతరం కోస్టల్ సైక్లథాన్–2026' కార్యక్రమాన్ని చేపట్టిందన్నారు. దేశభక్తి, తీరప్రాంత భద్రత, పర్యావరణ పరిరక్షణ పట్ల ప్రజలకు అవగాహన కల్పించడమే సైక్లథాన్ ప్రధాన ఉద్దేశ్యమన్నారు. ఈ కార్యక్రమంలో సి.ఐ.ఎస్.ఎఫ్. సిబ్బంది, అధికార్లు రెండు బృందాలుగా ఏర్పడి జనవరి 28న పశ్చిమ బెంగాల్, గుజరాత్‌లో బయలుదేరాయన్నారు. ఈ రెండు బృందాలు ఫిబ్రవరి 22న కేరళ రాష్ట్రంలోని కొచ్చిన్ చేరుకోవడంతో సైక్లథాన్ కార్యక్రమం ముగుస్తుందన్నారు. పశ్చిమ బెంగాల్ నుండి బయలుదేరిన సైక్లథాన్ బృందం నేడు భోగాపురం చేరుకోవడంతో వారికి ఘనంగా స్వాగతం పలకడం, ప్రజలతో మమేకం కావడం జరిగిందన్నారు. ఇటువంటి బృహత్తర కార్యక్రమాన్ని చేపట్టిన సిఐఎస్ఎఫ్ బృందంతో భాగస్వాములం కావడం మనందరి బాధ్యతన్నారు. తీరప్రాంతం గుండా శత్రువులు మనదేశంలోకి ప్రవేసించే అవకాశం ఉన్న కారణంగా దేశ భద్రతకు ఎటువంటి ముప్పు వాటిల్లకుండా 6లో

# సిబ్బంది సంక్షేమమే మా ప్రాధాన్యం


**జిల్లా ఎస్పీ తుహిన్ సిన్హా**

**సంపర్క్ (ఫోన్-ఇన్ 93469 12011) కార్యక్రమం ప్రారంభం**

**నేరుగా జిల్లా ఎస్పీ తో మాట్లాడిన 27 మంది సిబ్బంది.**

**డిజిపి ఆదేశాల మేరకు ఎస్పీ సంపర్క్ వ్యవస్థాగత అమలు**

**అనకాపల్లి, మనం బ్యూరో ఫిబ్రవరి 06:** పోలీసు శాఖలో క్రమశిక్షణ, నైతికత విశ్వసనీయత పెరగాలంటే సిబ్బంది సంక్షేమం, గౌరవం అత్యంత కీలకమని డీజీపీ హరీష్ కుమార్ గుప్తా, జారీ చేసిన ఆదేశాల మేరకు, అనకాపల్లి జిల్లా ఎస్పీ తుహిన్ సిన్హా, శుక్రవారం జిల్లా పోలీసు కార్యాలయంలో 'సంపర్క్' ఫోన్–ఇన్ కార్యక్రమాన్ని స్వయంగా ప్రారంభించారు. ?నాయకత్వానికి క్షేత్రస్థాయి సిబ్బందికి మధ్య ఉన్న అంతరాన్ని తొలగించి, సిబ్బంది తమ సమస్యలను ఎటువంటి భయం లేదా సంకోచం లేకుండా నేరుగా ఉన్నతాధికారుల దృష్టికి తీసుకువెళ్లేందుకు ఈ ఎస్పీ సంపర్క్ వేదికను ఏర్పాటు చేశారు. ?జిల్లావ్యాప్తంగా వివిధ హోదాల్లో పనిచేస్తున్న 27 మంది పోలీస్ సిబ్బంది నేరుగా ఎస్పీ గారితో ఫోన్ 93469 12011 ద్వారా మాట్లాడి తమ సమస్యలను వివరించారు. సిబ్బంది ప్రధానంగా సర్వీస్ విషయాలు (పోస్టింగ్స్, సెలవులు, బదిలీలు), ఆరోగ్య సమస్యలు, కుటుంబ ఇబ్బందులు పని ఒత్తిడికి సంబంధించిన అంశాలను ఎస్పీ దృష్టికి తెచ్చారు. ప్రతి సమస్యను శ్రద్ధగా విన్న ఎస్పీ , వాటి పరిష్కారం



కోసం సంబంధిత శాఖాధికారులకు తక్షణ ఆదేశాలు జారీ చేశారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ, "కానిస్టేబుల్స్ నుంచి హోమ్ గార్డ్స్ వరకు ప్రతి ఒక్కరూ పోలీస్ శాఖకు వెన్నెముక వంటి వారు. వారి సమస్యలను గోప్యంగా ఉంచుతూ, త్వరితగతిన పరిష్కరించడమే ఈ కార్యక్రమ ముఖ్య ఉద్దేశ్యం. దూర ప్రాంతాల నుండి ఆఫీసులకు రానవసరం లేకుండా నేరుగా ఫోన్ ద్వారా నాతో మాట్లాడవచ్చు" అని తెలిపారు. ప్రతి శుక్రవారం ఉదయం 11:00 గంటల నుండి 12:00 గంటల వరకు ఈ కార్యక్రమం నిరంతరాయంగా కొనసాగుతుంది. డీజీపీ ఆదేశాల ప్రకారం, ఈ కార్యక్రమం ద్వారా వచ్చే ప్రతి ఫిర్యాదును ప్రత్యేక రిజిస్టర్ లేదా డిజిటల్ లాగ్‌లో నమోదు చేసి, నిర్ణీత గడువులోగా పరిష్కరించడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో ఏవో సిహెచ్. తిలక్ బాబు, ఎస్బై ప్రసాద్, ఆఫీస్ సూపర్డెంట్ లు గిరి, దేవరాజుఇతర సిబ్బంది పాల్గొన్నారు.

# అడవిలో బందీల విముక్తి ఆపరేషన్ విన్యాసం




**విశాఖపట్నం మనం ఉత్తరాంధ్ర ప్రాంతీయ ప్రత్యేక ప్రతినిధి :** నేషనల్ సెక్యూరిటీ గార్డ్ ఆంధ్రప్రదేశ్‌లోని విశాఖపట్నంలో 02--05 ఫిబ్రవరి 2026 మధ్య హెచ్ ఆర్ ఓ జె విన్యాసాన్ని విజయవంతంగా నిర్వహించింది. ఈ విన్యాసంలో వాస్తవ యుద్ధ పరిస్థితులను అనుకరించి, నక్సల్స్ ప్రస్తుత కార్యకలాప విధానానికి అనుగుణంగా వివిధ నైపుణ్యాలు, ఆపరేషనల్ వ్యూహాలు తంత్రాలను సమన్యాయం చేస్తూ, యథార్థమైనతీవ్ర శిక్షణ వాతావరణాన్ని సృష్టించారు. ఈ విన్యాసం లక్ష్యం సంభవించే ముప్పులను ముందుగా అంచనా వేయడం, ప్రాంతంలో దృఢమైన భద్రతా వ్యవస్థను ఏర్పాటు చేయడానికి సమన్వయ ప్రక్రియలను సాధన చేయడం. ఈ విన్యాసంలో ఆంధ్రప్రదేశ్ పోలీస్, (గ్రేహౌండ్స్), ఆక్టోపస్ విభాగాలు ప్రథమ స్పందన దళాలుగా పాల్గొనగా, సిఆర్పిఎఫ్, ఐటిబిపి, ఎస్ డి ఆర్ ఎఫ్ ,అటవీ శాఖ, అగ్నిమాపక, వైద్య , గూఢచారి సంస్థల నుండి గణనీయమైన మద్దతు లభించింది. అత్యవసర పరిస్థితుల్లో వేగవంతమైన మరియు ప్రభావవంతమైన స్పందనకు అంతర ఏజెన్సీ సమన్వయం మరియు పరస్పర అనుసంధాన సామర్థ్యాన్ని ఈ విన్యాసం స్పష్టంగా చాటింది. ఈ విన్యాసంలో ప్రధానంగా కింది ఆపరేషనల్ అంశాలపై దృష్టి సారించారు:

**బందీల విముక్తి మిషన్...**కౌంటర్ ఐ ఈ డి (తాత్కాలికంగా తయారు చేసిన పేలుడు పరికరాలు) విధానాలు,అడవి యుద్ధ తంత్రాలు,విన్యాసం పూర్తయిన అనంతరం, హెచ్ఆర్ఓజే పరిస్థితుల్లో ఉపయోగించిన ఆయుధాలు పరికరాల ప్రదర్శనను ఏర్పాటు చేసి, ఆధునిక ఆపరేషనల్ సాధనాలు వ్యూహాల వినియోగ సామర్థ్యంపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా గ్రేహౌండ్స్ గ్రూప్ కమాండర్ (ఆపరేషన్స్) డా. సుమిత్ గరుడ్, ఐపీఎస్ మాట్లాడుతూ, ఎన్ ఎస్ జి బృందం చేపట్టిన 6లో

# జీకేవీధి మండలంలో రైతుల నమోదు ప్రక్రియ వేగవంతం



## 12,357 రైతులకు గాను 6,259 మందికి పూర్తి మిగిలిన వారూ తప్పనిసరిగా నమోదు చేసుకోవాలి : ఏవో గిరిబాబు

**గూడెంకొత్తవీధి, ఫిబ్రవరి 6 మనం ప్రతినిధి :** మండలంలో రైతుల నమోదు కార్యక్రమం ఊపందుకుంది. మండలంలో ఉన్న మొత్తం 12,357 మంది రైతుల్లో ఇప్పటి వరకు 6,259 మంది రైతుల నమోదు విజయవంతంగా పూర్తయిందని మండల వ్యవసాయ అధికారి దాసరి గిరిబాబు వెల్లడించారు. రైతుల సంక్షేమాన్ని దృష్టిలో పెట్టుకుని ఈ కార్యక్రమాన్ని వేగవంతం చేస్తున్నామని ఆయన తెలిపారు.పట్టాదారు పాసుపుస్తకాలు, పోడు పట్టాలు కలిగిన ప్రతి రైతు తప్పనిసరిగా నమోదు చేయించుకోవాలని ఆయన స్పష్టం చేశారు. నమోదు చేసుకున్న రైతులకు ప్రభుత్వ పథకాల లబ్ధి సకాలంలో అందే అవకాశం ఉండటంతో పాటు, భవిష్యత్తులో అందించే ఆర్థిక సహాయం, పంటల ప్రోత్సాహకాలు, ఇతర సబ్సిడీలు పారదర్శకంగా చేరేందుకు ఈ నమోదు ఎంతో ఉపయోగపడుతుందని చెప్పారు.మండలంలో ఇంకా నమోదు చేయించుకోని 6,098 మంది రైతులను గుర్తించి వారి వివరాలను కూడా త్వరలోనే నమోదు చేయడానికి ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. రైతులు ఎటువంటి అపోహలు లేకుండా ముందుకు వచ్చి తమ వివరాలను నమోదు చేయించుకోవాలని కోరారు.ఈ నమోదు ప్రక్రియ పూర్తికావడంతో మండలంలోని రైతుల సమగ్ర వివరాలు ప్రభుత్వానికి అందుబాటులోకి వస్తాయి. దీని ద్వారా అవసరమైన సమయంలో సహాయం త్వరగా అందించేందుకు వీలు కలుగుతుందని అధికారులు భావిస్తున్నారు. రైతుల అభివృద్ధి, వ్యవసాయ రంగం బలోపేతం దిశగా ఇది కీలక అడుగుగా నిలుస్తుందని వ్యవసాయ శాఖ పేర్కొంది. అందువల్ల మండలంలోని రైతులు ఆలస్యం చేయకుండా సమీప వ్యవసాయ కార్యాలయాన్ని సంప్రదించి తమ నమోదు వెంటనే పూర్తి చేసుకోవాలని అధికారులు పిలుపునిచ్చారు.

# జాతీయ రహదారిపై ప్రమాదాల నియంత్రణకు చర్యలు

## విజయనగరం జిల్లా ఎస్పీ ఎ.ఆర్.దామోదర్







**విజయనగరం మనం న్యూస్:** పూసపాటిరేగ పోలీసు స్టేషను జిల్లా ఎస్పీ ఎ.ఆర్.దామోదర్,ఐపిఎస్ ఫిబ్రవరి 6న ఆకస్మికంగా సందర్శించి, పోలీసు స్టేషన్ల పరిసరాలను పరిశీలించారు. జాతీయ రహదారిపై ప్రమాదాల నియంత్రణకు చర్యలు చేపట్టాలని అధికారులను జిల్లా ఎస్పీ ఎ.ఆర్.దామోదర్ ఆదేశించారు.ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ ఎ.ఆర్.దామోదర్,ఐపిఎస్ మాట్లాడుతూ పోలీసు స్టేషను పరిసరాలు ఆహ్లాదకంగా, పరిశుభ్రంగా ఉంచాలన్నారు. పోలీసు స్టేషనుకు వచ్చే బాధితులతో మర్యాదగా ప్రవర్తించాలని, వారు చెప్పే విషయాలను శ్రద్ధగా విని, వారి సమస్యలను పరిష్కరించాలన్నారు. స్మార్ట్ పోలీసింగుతో ప్రజలకు మెరుగైన సేవలందించాలని, సాంకేతికతను పమర్థవంతంగా వినియోగించుకోవాలన్నారు. పోలీసు స్టేషను పరిధిలో ఎక్కువ సిసి కెమెరాలను అమర్చాలని, గస్తీ, జాతీయ రహదారిపై పెట్రోలింగును ముమ్మరం చేయాలని, రహదారి ప్రమాదాల నియంత్రణకు కట్టుదిట్టమైన చర్యలు చేపట్టాలని అధికారులను జిల్లా ఎస్పీ ఆదేశించారు. పోలీసు స్టేషనులో రికార్డులు, సిడి ఫైల్స్, హిస్టరీ షీట్లు, నాన్ బెయిలబుల్ వారంట్లను జిల్లా ఎస్పీ సమీక్షించారు. మహిళలు, బాలలు, సైబరు, రహదారి భద్రత పట్ల ప్రజల్లో చైతన్యం తీసుకురావాలని, నిరంతరం అవగాహన కార్యక్రమాలు చేపట్టాలన్నారు. డయల్ 100/112 ఫిర్యాదులపై తక్షణమే స్పందించాలని, సంఘటనా స్థలంకు వెంటనే చేరుకొని, సమస్య పరిష్కారానికి కృషి చేయాలని అధికారులు, సిబ్బందిని జిల్లా ఎస్పీ ఆదేశించారు. రహదారి భద్రతకు ప్రాధాన్యత కల్పిస్తూ ప్రతీ ద్విచక్ర వాహనదారుడు హెల్మెట్ ధరించే విధంగా అవగాహన కల్పించాలన్నారు. పోలీసు సిబ్బంది కూడా హెల్మెట్ వినియోగించే విధంగా చూడాలన్నారు. పూసపాటిరేగ మండలం చల్లవానితోట పంచాయతీ కొండగుడ్డి గ్రామంలో జరిగిన హత్య కేసుకు సంబందించిన వివరాలను భోగాపురం రూరల్ సిఐని అడిగి తెలుసుకున్నారు. ఈ కేసులో నిందితుడికి శిక్షపడే విధంగా సాక్ష్యాలను సేకరించాలని అధికారులను జిల్లా ఎస్పీ ఆదేశించారు. పోలీసు స్టేషన్లులో దర్యాప్తులో ఉన్న వివిధ కేసులు కేసు డైరీలను, రికార్డులను జిల్లా ఎస్పీ పరిశీలించి, ఆయా కేసుల్లో దర్యాప్తును వేగవంతంగా పూర్తి చేయాలని, అధికారులకు జిల్లా ఎస్పీ దిశా నిర్దేశం చేసారు. ఈ ఆకస్మిక తనిఖీల్లో భోగాపురం రూరల్ సిఐ జి.రామకృష్ణ, ఎస్బీ సిఐ ఎ.వి.లీలారావు, పూసపాటిరేగ ఎస్ఐ ఐ.దుర్గా ప్రసాద్, ఇతర పోలీసు అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

# జోయాలుక్కాస్ వారి 'బ్రిలియన్స్ డైమండ్ జ్యువెల్లరీ షో'

విశాఖపట్నంలో ఫిబ్రవరి 6 నుండి 22 వరకు. : విశాఖపట్నం, ఆంధ్రప్రదేశ్ – ఫిబ్రవరి 2026: ద వరల్డ్స్ ఫేవరెట్ జ్యువెలర్, జోయాలుక్కాస్, ఫిబ్రవరి 6, 2026 నుండి విశాఖపట్నంలోని సంపత్ వినాయక టెంపుల్ వద్ద ఉన్న తమ షోరూమ్‌లో 'బ్రిలియన్స్ డైమండ్ జ్యూయలరీ షో'తో ఆంధ్రప్రదేశ్‌ను అబ్బురపరచడానికి సిద్ధంగా ఉన్నారు. ఎంతో ఆసక్తిగా ఎదురుచూస్తున్న ఈ ప్రదర్శన డైమండ్ ఆభరణాలలో నైపుణ్యం, సొగసు మరియు వినూత్నత యొక్క మరపురాని వేడుకగా ఉండబోతోంది.అత్యద్భుతమైన వివాహ ఆభరణాల సెట్ల నుండి సమకాలీన నిత్య మెరుపుల వరకు, ఈ ప్రదర్శనలో కాలాతీత సంప్రదాయాన్ని ఆధునిక సౌందర్యంతో కలిపే ఆభరణాలు ఉన్నాయి. ప్రతి డిజైన్ ఒక కళాఖండం, ప్రదర్శన సమయంలో పరిమిత కాలం వరకు మాత్రమే అందుబాటులో ఉంటుంది .జోయాలుక్కాస్ గ్రూప్ ఛైర్మన్ & మేనేజింగ్ డైరెక్టర్ డా. జోయ్ అలుక్కాస్ మాట్లాడుతూ, "ది బ్రిలియన్స్ డైమండ్ జ్యువెలరీ షో' అనేది వజ్రాల శాశ్వత ఆకర్షణకు మరియు ఆభరణాల డిజైన్‌లో పరిపూర్ణత పట్ల మాకున్న అభిరుచికి మేము ఇచ్చే నివాళి. విశాఖపట్నం మా హృదయాల్లో ప్రత్యేక స్థానాన్ని కలిగి ఉంది, మరియు పండుగల సమయంలో ఈ ప్రదర్శన వినియోగదారులకు అందం, వ్యక్తిత్వం మరియు అత్యుత్తమ కళాత్మకతను ప్రతిబింబించే డిజైన్లను కనుగొనడానికి ఒక ప్రత్యేక అవకాశాన్ని అందిస్తుంది" అని అన్నారు.ఈ సందర్భంగా, ప్రదర్శన కాలంలో రూ. 1 లక్ష మరియు అంతకంటే ఎక్కువ విలువైన డైమండ్ జ్యూయలరీ కొనుగోలు చేసిన ప్రతి కస్టమర్‌కు ఒక ఉచిత బంగారు నాణెం లభిస్తుంది, ఇది షాపింగ్ అనుభవానికి మరింత మెరుపును జోడిస్తుంది.'బ్రిలియన్స్ డైమండ్ జ్యువెలరీ షో' ప్రత్యేకంగా జోయాలుక్కాస్ విశాఖపట్నం షోరూమ్‌లో 2026 ఫిబ్రవరి 22 వరకు జరుగుతుంది. సందర్శకులను డైమండ్ల యొక్క అద్భుతమైన ప్రపంచాన్ని అన్వేషించమని ఆహ్వానిస్తున్నాము, ఇక్కడ ప్రతి ఆభరణం విలాసం, ప్రేమ మరియు శాశ్వత మనోజ్ఞతను తెలియజేస్తుంది.






# అడవిలో బందీల విముక్తి ఆపరేషన్ విన్యాసం

5వ పేజీతరువాయి

సమన్వయపూర్వక ప్రయత్నాలను ప్రశంసిస్తూ, ఈ విన్యాసం ద్వారా ఎన్ ఎస్ జి రాష్ట్ర పోలీస్ బలగాల మధ్య సమన్వయం మరింత బలోపేతం అయి, వాస్తవ కాల ముప్పులను ఎదుర్కొనే ఏకీకృత మరియు సమర్థమైన స్పందన వ్యవస్థ ఏర్పడిందని తెలిపారు. ఇలాంటి విన్యాసాలు ఆపరేషనల్ సిద్ధతను మెరుగుపరచడమే కాకుండా, కీలక దశల్లో వేగవంతమైన మరియు సమగ్ర నిర్ణయాలు తీసుకునేలా స్పందన దళాలను శక్తివంతం చేస్తాయని ఎన్ఎస్‌జి పునరుద్ఘాటించింది. ఈ విన్యాసం ద్వారా ఎన్ ఎస్ జి, గ్రేహౌండ్స్ ఆక్టోపస్ మధ్య సహకార సామర్థ్యం గణనీయంగా బలపడుతుందని, నక్సల్స్ లేదా ఉగ్రవాద సంబంధిత అత్యవసర పరిస్థితుల్లో మరింత దృఢమైన మరియు ప్రభావవంతమైన స్పందనకు ఇది దోహదపడు తుందని, సంక్షోభ సమయాల్లో ప్రజల భద్రతను నిర్ధారించడంలో కీలక పాత్ర పోషిస్తుందని భావిస్తున్నారు.

# దేశభక్తి, తీరప్రాంత భద్రత, పర్యావరణ పరిరక్షణ ధ్యేయంగా సైక్లథాన్

5వ పేజీతరువాయి

కేంద్ర బలగాలకు మెరైన్ మరియు స్థానిక పోలీసులకు సహకరించాల్సిన అవసరం ఈ దేశ పౌరులుగా అందరిపైనా ఉందన్నారు. తీర ప్రాంతంలో ఎవరైనా అపరిచిత వ్యక్తులు సంచరించినా, అనుమానాస్పదంగా ఏమైనా వాహనాలు, పడవలు కనిపించినా వెంటనే సమాచారాన్ని అందించాలన్నారు. ఇటువంటి సమాచాన్ని అందించడంలో మనం నిర్లక్ష్యం వహిస్తే దేశ భద్రతకు ముప్పు ఏర్పడే ప్రమాదం ఉందన్నారు. కావున, ప్రజలందరూ అప్రమత్తంగా ఉండాలని, అపరిచిత వ్యక్తులు, అనుమానిత వస్తువులు, వాహనాలు, పడవలు గురించిన సమాచారాన్ని అందించాలని ప్రజలకు, యువతకు జిల్లా ఎస్పీ ఎ.ఆర్.దామోదర్ పిలుపు నిచ్చారు. అనంతరం సిఐఎస్ఎఫ్ అసిస్టెంట్ కమా ండెంట్ జిల్లా ఎస్పీకి మెమెంటో అందజేశారు. వందేమాతరం, భారతమాతకు జై, జై భారత్ అన్న నినాదాలతో తీర ప్రాంత మంతా దేశభక్తితో నిండిపోయింది. అనంతరం జెండా ఊపి ఈ సైకిల్ ర్యాలీని భోగా పురంలో జిల్లా ఎస్పీ ప్రారంభించారు. ఈ సైక్లథాన్ లో పాల్గొన్న సి.ఐ.ఎస్.ఎఫ్. సిబ్బంది, అధికారులను స్థానిక ప్రజలు, యువత, విద్యార్థులు, అభినందించి, శుభాకాంక్షలు తెలిపి, భారత దేశ పతాకాలను ఎగురవేసి తమ దేశభక్తిని చాటుకున్నారు. ఈ కార్యక్రమంలో భోగాపురం సిఐ కె.దుర్గా ప్రసాద్, ఎస్బీ సిఐ ఎ.వి. లీలారావు, సిఐఎస్ఎఫ్ అసిస్టెంట్ కమాండెంట్ ఎ.కె.మహాపాత్ర, ఎస్ఐలు వి.పాపారావు ఇతర పోలీసు అధికారులు, సిబ్బంది, యువత, విద్యార్థులు, స్థానిక ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# గంజాయి, డ్రగ్స్ లైంగిక నేరాలపై విద్యార్థులకు అవగాహన

**విశాఖపట్నం మనం ఉత్తరాంధ్ర ప్రాంతీయ ప్రత్యేక ప్రతినిధి :** పెందుర్తి పోలీస్ స్టేషన్ ఇన్స్పెక్టర్ కె.వి. సతీష్ కుమార్ సూచనల మేరకు, పెందుర్తి ప్రభుత్వ జడ్పీ హై స్కూల్‌లో గంజాయి, డ్రగ్స్ వినియోగం వల్ల కలిగే దుష్పరిణామాలు మరియు లైంగిక నేరాలపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమాన్ని పెందుర్తి పోలీస్ స్టేషన్ సబ్ ఇన్స్పెక్టర్ పి. లక్ష్మి నిర్వహించారు ఈ సందర్భంగా సబ్ ఇన్స్పెక్టర్ పి. లక్ష్మి విద్యార్థినీ-విద్యార్థులతో ప్రత్యక్షంగా మాట్లాడుతూ, గంజాయి ఇతర మాదకద్రవ్యాల వినియోగం వల్ల శారీరకంగా, మానసికంగా ఎదురయ్యే తీవ్రమైన సమస్యలు, చదువుపై భవిష్యత్తుపై పడే దుష్ప్రభావాలను చాలా వివులంగా, సులభంగా అర్థమయ్యే రీతిలో వివరించారు. యువత చెడు అలవాట్లకు బానిసలు కాకుండా ఉండేందుకు తల్లి దండ్రులు, ఉపాధ్యాయుల సూచనలు పాటించాలని సూచించారు. అలాగే, లైంగిక నేరాలు, పోక్సో చట్టం, మంచి స్పర్శ చెడు స్పర్శ అంశాలపై కూడా విద్యార్థులకు అవగాహన కల్పించారు. ఎవరైనా అనుమానాస్పదంగా ప్రవర్తించినా లేదా ఇబ్బందికర పరిస్థితి ఎదురైనా, భయపడకుండా వెంటనే తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు లేదా పోలీసులకు సమాచారం ఇవ్వాలని తెలిపారు. పోలీస్ శాఖ ఎల్లప్పుడూ విద్యార్థుల భద్రతకు అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు.ఈ అవగాహన కార్యక్రమం ద్వారా విద్యార్థుల్లో చట్టాలపై అవగాహన, ఆత్మవిశ్వాసం మరియు సామాజిక బాధ్యత పెరుగుతాయని తెలిపారు. ఇలాంటి అవగాహన కార్యక్రమాలను భవిష్యత్తులో కూడా పాఠశాలలు, కళాశాలల్లో కొనసాగిస్తామని పెందుర్తి పోలీసులు పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయ బృందం, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# బలిజిపేట పోలీస్ స్టేషన్ తనిఖీ చేసిన ఎస్పీ ఎస్.వి.మాధవ్ రెడ్డి,





**పార్వతీపురం మనం ఉత్తరాంధ్ర ప్రాంతీయ ప్రత్యేక ప్రతినిధి**
పార్వతీపురం మన్యం జిల్లా, పార్వతీపురం రూరల్ సర్కిల్ పరిధిలో గల బజిలిపేట పోలీస్ స్టేషన్ ను జిల్లా ఎస్పీ ఎస్.వి.మాధవ్ రెడ్డి, ఆకస్మికంగా తనిఖీ నిర్వహించారు. ఈ తనిఖీ లలో భాగంగా పోలీసు స్టేషను ఆవరణాన్ని, స్టేషన్ లోని లాకప్,కంప్యూటర్ గది,రైటర్ రూం, రిసెప్షన్ కౌంటర్ లను పరిశీలించారు. సీసీటీఎన్ ఎస్ లో మెడ్లీపర్ అప్లికేషను ద్వార ఆసుపత్రిలకు వుండ్ సర్టిఫికేట్, పోస్ట్మార్టం సర్టిఫికేట్ కోసం దరఖాస్తులు ఏమైనా పంపించార, ఏవిధంగా ఈ అప్లికేషను ద్వారా రిపోర్ట్స్ పొందుతున్నారు అని అడిగి తెలుసుకున్నారు. అదేవిధంగా ఎం ఆర్ అప్లికేషను, ఆర్ ఓ రోల్, ఎన్ఐసి మెయిల్ గురించి ఎస్సైని అడిగి తెలుసుకున్నారు. ధర్మ అప్లికేషన్ ను ఉపయోగించి కేసు ఇన్వెస్టిగేషన్ ఏవిధంగా చేస్తున్నారో అడిగి తెలుసుకొని తగు సూచనలు చేసారు. పోలీసు స్టేషన్లలో పెండింగ్ లో ఉన్న కేసులు,ఇటీవలి కాలంలో నమోదు కాబడిన ముఖ్యమైన కేసులకు సంబంధించిన దర్యాప్తులో భాగంగా కేసు ఫైల్స్ ను, పెండింగ్ ట్రయల్లో ఉన్న కేసులు, స్టేషన్ లో నిర్వహిస్తున్న వివిధ రకాల రికార్డులను పరిశీలించి, నిర్వహణ సక్రమంగా ఉండాలని ఆదేశించారు. ఎం.వి. నిబంధనలు ఉల్లంఘించిన వారిపైనా, హెల్మెట్ ధరించని వారిపైనా, మద్యం సేవించి వాహనాలు నడిపే వారిపైనా కఠినంగా వ్యవహరిస్తూ, వారిపై కేసులు నమోదు చెయ్యాలని ఆదేశాలు జారీచేసారు.అనంతరం సిబ్బందితో మమేఖమై సిబ్బంది హెల్మెట్ ధరించి ప్రయాణం చేయాలని, మార్పు మననుండే మొదలైతే అది ఇతరులకు మార్గదర్శకం అవుతుందని హెల్మెట్ ధారణ లేకుండా వాహనం నడిపితే ఎవరినైన ఉపేక్షించేది లేదని, హెల్మెట్ వినియోగం పట్ల అవగాహన కల్పించాలని తెలియజేసారు. ఈ తనిఖీలలో ఎస్పీతో పాటుగా బలిజిపేట ఎస్సై సింహాచలం సిబ్బంది పాల్గొన్నారు.


# 48 లక్షల తో కమ్యూనిటీ శానిటరీ కాంప్లెక్స్ మంజూరు



**రాజవొమ్మంగి ఫిబ్రవరి 06 మనం న్యూస్ :**రాజవొమ్మంగి బాలికల గురుకుల పాఠశాలకు రూ 48 లక్షలతో కమ్యూనిటీ శాని టరీ కాంప్లెక్స్ మంజూరు అయినట్లు ఆర్ డబ్ల్యు ఎస్ డీఈ సూరశివ తెలిపారు. పాఠశాలలో జరుగుతున్న పనులను ఆయన శుక్రవారం పరిశీలించారు. టాయిలెట్స్, బాత్ రూమ్స్ తో ఈ కాంప్లెక్స్‌లో 16 యూనిట్స్ ఉంటాయన్నారు. ఓవర్ హెడ్ ట్యాంకు ఏర్పాటు చేసి రన్నింగ్ వాటర్ ఇస్తామన్నారు. కాంప్లెక్స్ పనులు నాణ్యత ప్రమాణాలతో చెయ్యాలని కాంట్రాక్టర్ ను ఆదదేశించారు. జేఇ సీతారాం ఉన్నారు.

# ద్విచక్ర వాహనం చక్రంలో ఇరుక్కున్న చున్నీ

## దంపతులకు గాయాలు భార్య పరిస్థితి విషమం



**విశాఖపట్నం మనం ఉత్తరాంధ్ర ప్రాంతీయ ప్రత్యేక ప్రతినిధి**
విశాఖ ఎండాడ జూ పార్క్ జాతీయ రహదారిపై ఘోర ప్రమాదం జరిగింది. ద్విచక్ర వాహనంపై సిటీ వైపు వెళ్తున్న దంపతుల్లో భార్య చున్నీ వెనుక చక్రంలో ఇరుక్కోవడంతో వాహనం పల్టీ కొట్టింది. ఇద్దరూ రోడ్డుపై పడిపోగా, చున్నీ మెడకు బలంగా చుట్టుకోవడంతో భార్య అపస్మారక స్థితికి చేరింది. ఈ సంఘటనలో భర్తకు స్వల్ప గాయాలయ్యాయి. స్థానికులు వెంటనే ఆటోలో సమీప ఆసుపత్రికి తరలించారు. పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.

# చెరుకుమల్లాలో పీజీఆర్ఎస్ విచారణ..

## సమస్యలపై అధికారుల దృష్టి

### కార్డుదారులతో ముఖాముఖి..ఐవీఆర్ఎస్ కాల్స్‌కు తప్పనిసరిగా స్పందించాలి :తహసిల్దార్ అన్నాజీరావు



**గూడెంకొత్తవీధి ఫిబ్రవరి 6 మనం ప్రతినిధి :** మండలంలో ప్రజలకు ప్రభుత్వ సేవలు సమర్థవంతంగా అందుతున్నాయా అనే దానిపై ప్రత్యేక దృష్టి సారిస్తున్నట్లు జీకేవీది తహసిల్దార్ అన్నాజిరావు అన్నారు.ఈ క్రమంలో శుక్రవారం గుమ్మిరేవులు పంచాయతీ పరిధిలోని చెరుకుమల్లా గ్రామంలో అత్యవసర తనిఖీలు నిర్వహించారు. పీజీఆర్ఎస్ విచారణ చేపట్టి గ్రామస్తుల నుంచి వచ్చిన ఫిర్యాదులను స్వయంగా పరిశీలించారు. ప్రజల సమస్యలను ఒక్కొక్కటిగా తెలుసుకుని సంబంధిత శాఖలతో సమన్వయం చేసి వీలైనంత త్వరగా పరిష్కరించేందుకు చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు.విచారణ సందర్భంగా గ్రామస్తులు తాగునీరు, రేషన్ సరఫరా, మౌలిక వసతులు తదితర అంశాలపై తమ అభిప్రాయాలు వెల్లడించగా, వాటిని అధికారులు శ్రద్ధగా విని అవసరమైన చర్యలు చేపట్టాలని సిబ్బందికి ఆదేశించారు. ప్రజల నుండి వచ్చిన ఫిర్యాదులను నిర్లక్ష్యం చేయకుండా సమయానికి పరిష్కరించడం ద్వారా ప్రభుత్వంపై విశ్వాసం మరింత పెరుగుతుందని పేర్కొన్నారు.అనంతరం సప్పర్ల, కొంగపాకల గ్రామాల్లోని న్యాయ ధర దుకాణాలను ఆకస్మికంగా తనిఖీ చేశారు. దుకాణాల్లో ఉన్న సరుకుల నిల్వలు, పంపిణీ రికార్డులు, కార్డుదారులకు అందుతున్న సేవలను వివరంగా పరిశీలించారు. అర్హులైన ప్రతి కుటుంబానికి సరుకులు సమయానికి, ఎలాంటి అవకతవకలు లేకుండా అందేలా చూసుకోవాలని డీలర్లకు కఠినంగా సూచించారు. పారదర్శకతకు ప్రాధాన్యం ఇవ్వాలని, ఎలాంటి ఫిర్యాదులు తలెత్తకుండా జాగ్రత్తలు తీసుకోవాలని ఆదేశించారు.ఈ సందర్భంగా కార్డుదారులతో నేరుగా మాట్లాడి అందుతున్న బియ్యం, ఇతర నిత్యావసర సరుకుల నాణ్యతపై అభిప్రాయాలు తెలుసుకున్నారు. ప్రభుత్వం అమలు చేస్తున్న ఐవీఆర్ఎస్ కాల్స్ గురించి అవగాహన కల్పిస్తూ, కాల్ వచ్చినప్పుడు నిర్లక్ష్యం చేయకుండా తప్పనిసరిగా స్పందించాలని కోరారు. ప్రజలు ఇచ్చే నిజమైన అభిప్రాయాలు సరఫరా వ్యవస్థలో లోపాలను గుర్తించి వెంటనే సరిదిద్దేందుకు ఎంతో ఉపయోగపడతాయని తెలిపారు.ప్రజా ఫిర్యాదుల పరిష్కారం నుంచి న్యాయ ధర దుకాణాల పర్యవేక్షణ వరకు ప్రతి అంశంలో బాధ్యతాయుతంగా వ్యవహరించడం ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని అధికారులు పేర్కొన్నారు. ఇలాంటి తనిఖీలు నిరంతరం కొనసాగిస్తూ ప్రజలకు మెరుగైన సేవలు అందేలా చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు. ప్రజల సహకారం ఉంటే సంక్షేమ పథకాలు మరింత సమర్థవంతంగా అమలు చేయగలమని తెలిపారు.

# ప్రజా సమస్యల పరిష్కారమే ధ్యేయంగా కూటమి ప్రభుత్వం

## ఎమ్మెల్యే రాష్ట్ర ఎస్టీ సంక్షేమ కమిటీ చైర్ పర్సన్ మిరియాల శిరీషాదేవి



**రాజవొమ్మంగి మనం న్యూస్ 6 .02 :**ప్రజా సమస్యల పరిష్కారమే ధ్యేయంగా కూటమి ప్రభుత్వం పనిచేస్తుందని రంపచోడవరం ఎమ్మెల్యే, రాష్ట్ర ఎస్టీ సంక్షేమ కమిటీ చైర్ పర్సన్ మిరియాల శిరీషాదేవి అన్నారు. రాజవొమ్మంగి మండలం వట్టిగెడ్డ ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో శుక్రవారం ప్రజాదర్బార్ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రతీ సమస్య పరిష్కారం చేస్తామన్నారు. దరఖాస్తుదారులు ఎలాంటి ఇబ్బందులు పడకుండా ఆయా మండల కేంద్రాల్లో ప్రతీ శుక్రవారం ప్రజాదర్బార్ కార్యక్రమం ప్రభుత్వం పటిష్ఠంగా అమలు చేస్తున్నామన్నారు. ఆయా ప్రాంతాల్లో ఏర్పాటు చేసే కార్యక్రమాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ప్రభుత్వం దరఖాస్తుల పరిష్కారం పై చాలా చిత్తశుద్ధితో పనిచేస్తుందన్నారు.అలాగే ప్రజాదర్బార్ లో పలు సమస్యలు పై ఆమెకు విన్నవించారు. మరియు సింగంపల్లి గ్రామంలో పలు మౌళిక సమస్యలు పై ఆమెకు తెలియజేయగా సంబధిత అధికారులకు చరవాణిలో మాట్లాడి పరిష్కారం చేయాలని ఆదేశించారు. అలాగే పలు గ్రామాల ప్రజలు గృహ నిర్మాణ బిల్లులు మంజూరు, చేతిపంపులు ఏర్పాటు తదితర సమస్యలపై ఆమె దృష్టిలో పెట్టగా ప్రాధాన్యత ప్రకారం పరిష్కారం చేయనున్నట్లు పేర్కొన్నారు. కార్యక్రమంలో స్థానిక నాయకులు రాష్ట్ర దూదేకుల కార్పొరేషన్ డైరెక్టర్ షేక్ సుభానీ, రంపచోడవరం మండల పార్టీ అధ్యక్షులు పెంటపాటి అనంత మోహన్, అడ్డతీగల సొసైటీ చైర్మన్ బుర్లె హరిబాబు, జనసేన మండల పార్టీ అధ్యక్షులు బొదిరెడ్డి త్రిమూర్తులు, పీసా కమిటి ఉపాధ్యక్షులు దేవగిరి శివ, ఇళ్లా గోపి, అధిక సంఖ్యలో ప్రజలు పాల్గొన్నారు.

# పెదవలస సంతలో పోలీసుల ప్రత్యేక డ్రైవ్

## నిబంధనలు ఉల్లంఘిస్తే కఠిన చర్యలు :సబ్ ఇన్స్పెక్టర్ సురేష్



గూడెంకొత్తవీధి ఫిబ్రవరి 6 మనం ప్రతినిధి :మండలంలోని పెదవలస వారపు సంతలో జీకేవిధి సబ్ ఇన్స్పెక్టర్ సురేష్ ఆధ్వర్యంలో ప్రత్యేక డ్రైవ్ నిర్వహించారు. సంతకు భారీగా ప్రజలు, వాహనాలు తరలివచ్చే నేపథ్యంలో ప్రమాదాలను నివారించడం, రహదారి భద్రతపై అవగాహన కల్పించడం లక్ష్యంగా ఈ తనిఖీలు చేపట్టారు.ఈ సందర్భంగా వాహన చోదకులకు ట్రాఫిక్ నిబంధనల ప్రాముఖ్యతను వివరించారు. ద్విచక్ర వాహనాలు నడిపే వారు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని, సరైన వాహన పత్రాలతో చెల్లుబాటు అయ్యే డ్రైవింగ్ లైసెన్స్ కలిగి ఉండాలని సూచించారు. నిబంధనలు పాటించడం ద్వారా తమ ప్రాణాలతో పాటు ఇతరుల భద్రత కూడా కాపాడబడుతుందని తెలిపారు.అదేవిధంగా సైబర్ మోసాలపై ప్రజలకు అవగాహన కల్పించారు. తెలియని వ్యక్తుల నుంచి వచ్చే ఫోన్ కాల్స్, సందేశాలు, లింకులు నమ్మకూడదని, బ్యాంకు వివరాలు లేదా వ్యక్తిగత సమాచారాన్ని ఎట్టి పరిస్థితుల్లోనూ పంచుకోవద్దని హెచ్చరించారు. అనుమానాస్పద ఘటనలు ఎదురైతే వెంటనే పోలీసులకు సమాచారం ఇవ్వాలని సూచించారు.వాహనాలను అధిక వేగంతో నడపడం వల్ల జరిగే ప్రమాదాల గురించి ప్రత్యేకంగా హెచ్చరిస్తూ, వేగాన్ని అదుపులో ఉంచుకుని జాగ్రత్తగా ప్రయాణించాలని కోరారు. నిర్లక్ష్యంగా వాహనాలు నడిపితే ప్రమాదాలు సంభవించి కుటుంబాలకు తీవ్ర విషాదాన్ని మిగిల్చే ప్రమాదం ఉందని గుర్తు చేశారు.ట్రాఫిక్ నిబంధనలు అతిక్రమించి వాహనాలు నడిపిన వారిపై చట్టపరంగా చర్యలు తీసుకుంటామని సబ్ ఇన్స్పెక్టర్ సురేష్ స్పష్టం చేశారు. ప్రజల భద్రతే పోలీసుల ప్రధాన లక్ష్యమని, ఇలాంటి ప్రత్యేక డ్రైవ్‌లు కొనసాగిస్తూ రహదారులపై క్రమశిక్షణ పెంపొందించేందుకు కృషి చేస్తామని తెలిపారు. ప్రజలు స్వచ్ఛందంగా నిబంధనలు పాటిస్తే ప్రమాదాలు గణనీయంగా తగ్గుతాయని పేర్కొన్నారు.

# దారకొండ ఆశ్రమ పాఠశాల ఘటనపై అధికారుల సీరియస్..శాఖపరమైన చర్యలకు సిద్ధం

### విద్యార్థులకు కొట్టిన మాట వాస్తవమే..విచారణ చేపట్టిన డిప్యూటీ డైరెక్టర్ పరిమళ,ఏటిడబ్ల్యూఓ నాగ జయలక్ష్మి



**గూడెంకొత్తవీధి ఫిబ్రవరి 6 మనం ప్రతినిధి** : మండలంలో దారకొండ బాలుర ఆశ్రమ పాఠశాలలో విద్యార్థులను తీవ్రంగా కొట్టిన ఘటన జిల్లా వ్యాప్తంగా సంచలనంగా మారింది. భోజనం నాణ్యతపై ప్రశ్నించిన ఇద్దరు విద్యార్థులను హెచ్ఎం హేమచంద్ర దాడి చేయడంతో వారు ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నట్లు సమాచారం. ఈ ఘటనపై గిరిజన సంఘాలు, విద్యార్థుల తల్లిదండ్రులు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.సంఘటనపై స్పందించిన డిప్యూటీ డైరెక్టర్ పరిమళ, ఏటిడబ్ల్యూ అధికారి నాగజయ లక్ష్మితో కలిసి పాఠశాలను ఆకస్మికంగా తనిఖీ చేశారు. విద్యార్థులను విడివిడిగా విచారించి వివరాలు సేకరించారు. అనంతరం హెచ్ఎంను ప్రశ్నించగా, పిల్లలు భోజనం బాగోలేదని అడిగిన విషయం నిజమేనని, వారిని కొట్టినదీ వాస్తవమేనని ఒప్పు కున్నట్లు అధికారులు తెలిపారు.డిప్యూటీ డైరెక్టర్ పరిమళ మాట్లాడుతూ, ఘటనపై పూర్తిస్థాయి నివేదికను ఐటిడిఏ ప్రాజెక్ట్ అధికారి జిల్లా కలెక్టర్‌కు సమర్పిస్తామని, హెచ్ఎంపై శాఖపరమైన చర్యలు తప్పవని స్పష్టం చేశారు. విద్యార్థులకు విద్యతో పాటు మంచి భోజనం, సురక్షిత వాతావరణం కల్పించడం ఉపాధ్యాయుల బాధ్యతని, పిల్లలపై హింసను ఎట్టి పరిస్థితుల్లోనూ సహించబోమని హెచ్చరించారు. పాడేరు అరకు పరిధిలోని అన్ని ఆశ్రమ పాఠశాలల్లో ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా కఠిన చర్యలు తీసుకుంటామని తెలిపారు.ఇక ఈ ఘటనపై గిరిజన నాయకులు, తల్లిదండ్రులు తీవ్రంగా స్పందిస్తూ, మెనూ సక్రమంగా అమలు కావడం లేదని, పాఠశాలలో సరైన సదుపాయాలు లేవని ఆరోపించారు. అలాంటి పరిస్థితుల్లో విద్యార్థులను కొట్టడం అమానుషమని పేర్కొంటూ హెచ్ఎంపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.

పదో తరగతి విద్యార్థులకు ప్రత్యేక తరగతులు

పదో తరగతి పరీక్షలు సమీపిస్తున్న నేపథ్యంలో వెనుకబడిన విద్యార్థులకు ప్రత్యేక తరగతులు నిర్వహించాలని డిప్యూటీ డైరెక్టర్ ఆదేశించారు. ఈ ఏడాది ఐదు వేలకుపైగా విద్యార్థులు పరీక్షలు రాయనున్నారని, ఉత్తీర్ణత శాతం పెంచేందుకు అదనపు బోధన, రోజువారీ పరీక్షలు నిర్వహిస్తామని తెలిపారు. మార్కులను ఆన్లైన్లో నమోదు చేసి, విద్యార్థుల స్థాయిని బట్టి ప్రత్యేక శిక్షణ అందిస్తామని చెప్పారు. పరీక్షల ఏర్పాట్లపై జిల్లా కలెక్టర్ ఇప్పటికే సమీక్ష నిర్వహించారని, ఎటువంటి లోటుపాట్లు జరిగినా ఉపేక్షించబోమని హెచ్చరించారు.

# కొత్త పంపుడు స్టోరేజ్ ప్రాజెక్టులో స్థానికులకు ప్రాధాన్యం ఇవ్వాలి

### అన్యాయం జరిగితే ఆందోళన తప్పదు :జేఏసీ నాయకుల హెచ్చరిక



**గూడెంకొత్తవీధి ఫిబ్రవరి 6 మనం ప్రతినిధి :** అల్లూరి సీతారామరాజు జిల్లా సీలేరులో నిర్మించబోయే కొత్త పంపుడు స్టోరేజ్ ప్రాజెక్టులో స్థానికులకు అన్యాయం జరిగితే సహించబోమని జేఏసీ నాయకులు హెచ్చరించారు. దశాబ్దాలుగా సీలేరు ప్రాంతంలో నివసిస్తున్న ప్రజలకు, ముఖ్యంగా చదువుకున్న యువతకు ఉద్యోగ అవకాశాలు కల్పించాలని వారు డిమాండ్ చేశారు.శుక్రవారం సమావేశమైన జేఏసీ సభ్యులు సాండికోరి, బూసుకొండ, పార్వతినగరం ప్రాంతాలతో పాటు సీలేరు వాసులకు కూడా ఉపాధి అవకాశాలు ఇవ్వాలని కోరారు. జీవో నెంబర్--3 ప్రకారం స్థానిక ఎస్టీ, ఎస్సీ, బీసీ వర్గాలకు ప్రాధాన్యం కల్పించాలని స్పష్టం చేశారు. లేకపోతే రోడ్లపైకి వచ్చి ఆందోళన చేపట్టాల్సిన పరిస్థితి వస్తుందని హెచ్చరించారు.గతంలో జెన్‌కో అతిథి గృహంలో జరిగిన సమావేశంలో చీఫ్ ఇంజనీర్ కొత్త ప్రాజెక్టుకు సహకరిస్తే అందరికీ అవకాశాలు కల్పిస్తామని హామీ ఇచ్చారని, ఇప్పుడు భిన్నంగా మాట్లాడటం బాధాకరమని నాయకులు తెలిపారు. స్థానిక యువతకు ఉద్యోగాలు కల్పించేలా తక్షణ నిర్ణయం తీసుకోవాలని, లేకపోతే ఉన్నతాధికారులను కలిసి నివేదిక సమర్పించి పోరాటం కొనసాగిస్తామని జేఏసీ నాయకులు పేర్కొన్నారు.

# స్థానిక అసోసియేషన్ లకు పార్కుల అభివృద్ధి బాధ్యత

### - భీమిలి రోడ్ల విస్తరణపై త్వరితగతిన నివేదిక - ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు



భీమునిపట్నం, మనం ప్రతినిధి : స్థానిక అసోసియేషన్లకు అప్పగించడం ద్వారా పార్కులను.. సీఎస్ఆర్ నిధులతో స్మశానాలను.. అభివృద్ధి చేయాలని భీమిలి ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు చెప్పారు. భీమిలి క్యాంప్ కార్యాలయంలో శుక్రవారం జీవీఎంసీ మధురవాడ, భీమిలి జోన్ల సిబ్బందితో ఆయన సమీక్ష నిర్వహించారు. రెండు జోన్లలో ఉన్న పార్కులు, ఓపెన్ స్పేస్ లు, స్మశానాల సమాచారం, అక్కడున్న సమస్యలపై సమగ్ర వివరాలు అందజేయాలని ఆదేశించారు. ఒక ప్రణాళిక లేకుండా అండర్ గ్రౌండ్ విద్యుత్ కేబుల్స్ కోసం గోతులు తవ్వడం వల్ల అస్తవ్యస్త స్థితి నెలకొందని ఆగ్రహం వ్యక్తం చేశారు. భీమిలి బీచ్ రోడ్డు, మెయిన్ రోడ్డు, తగరపువలస రోడ్డు విస్తరణ వల్ల ఎన్ని కట్టడాలు పోతున్నాయనేది నివేదిక సిద్ధం చేయాలన్నారు. గతంలో భీమిలి – తగరపువలస రోడ్డు విస్తరణ కోసం 150 అడుగుల ఆర్డీపీ తయారు చేసినప్పటికీ, 80 అడుగులకు పరిమితం చేయాలని స్థానికుల నుంచి విజ్ఞప్తులు వస్తున్నాయని అధికారులు తెలియజేశారు. ఎండాడ రైతుబజార్ కోసం స్థలాన్ని ఎంపిక చేయాలని.. నిర్మాణంలో ఉన్న సాగర్ నగర్ – ఎండాడ రోడ్డు మధ్యలో అడ్డంకులు తొలగించాలని ఎమ్మెల్యే చెప్పారు. భీమిలిలో తాగునీటి సమస్య ఎక్కువగా ఉందని.. వాటర్ ఫిల్టరేషన్ ప్లాంట్ లేకపోవడంతో క్లోరినేటెడ్ నీటినే తాగాల్సి వస్తుందని స్థానిక నాయకులు ఫిర్యాదు చేయగా.. పరిష్కారానికి చర్యలు తీసుకోవాలన్నారు. చిల్లపేట చెరువు, ఎండాడ చెరువు దగ్గర వాకింగ్ ట్రాక్ సహా సుందరీకరణ పనుల డిజైన్లు తయారు చేయాలన్నారు. అసంపూర్తిగా ఉన్న కళ్యాణ మండపాలను గుర్తించి పూర్తి చేయాలని, తగరపువలసలో కళ్యాణ మండపం కోసం స్థలాన్ని అన్వేషించాలని సూచించారు. పర్యాటకులను ఆకర్షించేలా బీచ్ రోడ్డులో విగ్రహాలు ఏర్పాటు చేయాలన్నారు. గంట స్తంభం దగ్గర మార్కెట్ వివాదాన్ని పరిష్కరించాలని, లైట్ హౌస్ ప్రాంతం అభివృద్ధికి చర్యలు తీసుకోవాలని చెప్పారు. జోనల్ కమిషనర్లు వి. అయ్యప్ప నాయుడు, నాగేంద్ర, ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ శాంతిరాజు, కార్పొరేటర్ గాడు చిన్ని కుమారి లక్ష్మి, కూటమి నాయకులు చిక్కాల విజయ్ బాబు, గంటా నూకరాజు, గొలగాని నరేంద్ర, మొల్లి లక్ష్మణరావు, మాన్యాల సోంబాబు, కె.అచ్యుతరావు, లొడగల జానకిరామ్, కొప్పల రమేష్, తమ్మిన సూరిబాబు, చెట్టిపల్లి సన్యాసిరావు, పాసి త్రినాథరావు తదితరులు పాల్గొన్నారు.

# వైయస్సార్సీపీలో లుకలుక లు.!!

### పార్టీ మారనున్న వైకాపా క్యాడర్

**ఆనందపురం. మనం న్యూస్. ఫిబ్రవరి 6 :** రాష్ట్రంలో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అధికారం కోల్పోయిన తర్వాత పార్టీ బలోపేతానికి కృషిచేసిన ఎంతో మంది నాయకులు నిరాశతో ఉన్నప్పటికీ రాబోయే 2029లో రాష్ట్రంలో వైఎస్ఆర్సిపి జెండా ఎగరవేయాలని సదుద్దే శంతో పనిచేస్తుండగా కొంత మంది నాయకులు వలన ఇబ్బంది పడుతున్నట్లు సమా చారం. ఆనందపురం మండ లంలో పార్టీ బలోపేతం కృషిచేసిన ఎంతో మంది నాయకులకు పార్టీలో ఉన్న ఒక వ్యక్తిపై అసంతృప్తి ఉన్నట్లు నియోజకవర్గ అధిష్టానికి పలుమార్లు తెలియపరచిన ఫలితం లేకపో వడంతో పార్టీ జెండా మార్చాలని ఆలోచనలో మండలంలో సుమా రుగా ఏడు పంచాయతీల పెద్ద నాయకులు సన్నద్ధ మవుతున్నట్లు విశ్వసనీయ సమాచారం. మరి ఈ పంచా యతీ ఎంత వరకు వెళ్తుందో వేచి చూడాల్సిందే.

# ట్రీట్మెంట్ ప్లాంట్ ను పరిశీలిస్తున్న బోండా

**విశాఖపట్నం మనం ఉత్తరాంధ్ర ప్రాంతీయ ప్రత్యేక ప్రతినిధి :** గాజువాక నియోజకవర్గం 87వ వార్డ్ పరిధి సిదార్థనగర్ కి ఆనుకొని ఉన్న 12 ఎమ్మెల్ డి ట్రీట్మెంట్ ప్లాంట్ ను రాష్ట్ర కార్యదర్శి బోండా జగన్నాధం (జగన్) శుక్రవారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాబోయేది ఎండాకాలం అని ప్రజలకు మంచినీటి సమస్య లేకుండా చూడాలని పంప్ హౌస్ సిబ్బందికి సూచించారు.ఈ కార్యక్రమంలో జనసేన వార్డ్ అధ్యక్షులు శిరసపల్లి కనకరాజు, సెక్రటరీ బొట్టా ప్రకాష్,రాజన్ రాజు,బొడ్డా సన్యాసి,జెనసేన నాయకులు కర్రీ నరసింగరావు,కోరుకొండ కళ్యాణ్ చెక్రవర్తి, సుందర్ సునీల్,ఆదినారాయణ, ఏ ఈ కేదర్నాథ్, నారింద్ర, జయశ్రీ,సచివాలయం సిబ్బంది వాటర్ డిపార్ట్మెంట్ సభ్యులు పాల్గొన్నారు.

# అధిక వడ్డీలు వసూలు చేయడం నేరం




**పార్వతీపురం మనం ఉత్తరాంధ్ర ప్రాంతీయ ప్రత్యేక ప్రతినిధి :** పార్వతీపురం మన్యం జిల్లా ఎస్పీ ఎస్.వి.మాధవ్ రెడ్డి, ఆదేశాల మేరకు పార్వతీపురం ఏ.ఎస్.పి మనీషా రెడ్డి, ఉత్తర్వులుతో ఇటీవల జరిగిన కొన్ని సంఘటనలు దృష్టిలో పెట్టుకుని పార్వతీపురంలో అనాధికారికంగా నిర్వహిస్తున్న వడ్డీ వ్యాపారస్తులతో పార్వతిపురం పట్టణ సిఐ ప్రత్యేక సమావేశాన్ని ఏర్పాటు చేసి, ప్రభుత్వ నిబంధనలు కచ్చితంగా పాటించాలని ఆదేశించారు.సమావేశంలో సీఐ వెంకట్రావు మాట్లాడుతూ పార్వతీపురం పట్టణంలో అధిక వడ్డీలు వసూలు చేస్తూ ప్రజలను వేధించడం చట్టరీత్యా నేరమని పట్టణ సీఐ వెంకట్రావు స్పష్టం చేశారు. నిర్దేశిత పరిమితికి మించి వడ్డీలు వసూలు చేయడం, అప్పుల పేరుతో ప్రజలను బెదిరించడం, వేధింపులకు పాల్పడటం వంటి చర్యలు చట్ట విరుద్ధమని తెలిపారు. ఇలాంటి ఫిర్యాదులు అందితే సంబంధిత వడ్డీ వ్యాపారులపై కఠిన చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. లైసెన్సు లేకుండా వడ్డీ వ్యాపారం చేయడం కూడా నేరమేనని సీఐ తెలిపారు. వడ్డీ వ్యాపారులు తమ వ్యాపారాన్ని చట్ట పరిధిలోనే కొనసాగించాలని, పోలీస్ శాఖకు సహకరించాలని సూచించారు. ప్రజలు ఆర్థిక ఇబ్బందుల సమయంలో వడ్డీ వ్యాపారుల చేతుల్లో చిక్కి నష్టపోవడం సరికాదని పేర్కొంటూ, ప్రజలు ఎవరైనా అధిక వడ్డీలు వసూలు చేస్తున్నారన్న సమాచారం ఉంటే, ధైర్యంగా పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేయాలని సీఐ వెంకట్రావు కోరారు. చట్టం ప్రతి ఒక్కరికీ సమానమని, ప్రజల రక్షణే పోలీస్ శాఖ ప్రధాన లక్ష్యమని ఆయన స్పష్టం చేశారు.ఈ కార్యక్రమంలో సిఐ తో పాటుగా పార్వతీపురం పట్టణ ఎస్సైలు ప్రయోగమూర్తి,గోవింద్ సిబ్బంది, వ్యాపారస్తులు పాల్గొన్నారు.

# ఘనంగా గౌరమ్మ సారె ఊరేగింపు



**చోడవరం : మనం ప్రతినిధి : ఫిబ్రవరి 6** చోడవరం చిన్న బజారు లో వేంచేసియున్న గౌ పరమేశ్వరుల కు శుక్రవారం భక్తులు సారె ఊరేగింపు జరిపారు. ఓ పెద్ద ముత్తయిదువుగా గౌరమ్మను అన్వయించుకుని ఏటా భక్తులు పురప్రజలు అమ్మవారికి సారే సమర్పించడం ఆనవాయితీ సనాతన సాంప్రదాయమని స్థానికులు చెబుతున్నారు.

# నిరుపేదలకు వరంగా సీఎం సహాయ నిధి లబ్ధిదారులకు అండగా ఉండూరు దేముడు

**మాడుగుల మనం ప్రతినిధి :** మాడుగుల నియోజకవర్గంలోని నిరుపేదలకు ముఖ్యమంత్రి సహాయ నిధి ఒక వరమని, బాధితులకు అండగా నిలవడమే తమ ప్రధాన లక్ష్యమని తెలుగుదేశం పార్టీ ఆర్గనైజింగ్ కార్యదర్శి శ్రీ ఉండూరు దేముడు పేర్కొన్నారు. శుక్రవారం మాడుగుల మండల కేంద్రంలోని ఎమ్మెల్యే కార్యాలయం పి4 వేదికగా, గౌరవ ఎమ్మెల్యే శ్రీ బండారు సత్యనారాయణమూర్తి గారి ఆధ్వర్యంలో 17 మంది లబ్ధిదారులకు రూ. 8.92 లక్షల విలువైన చెక్కులను పంపిణీ చేశారు.

**క్షేత్రస్థాయిలో ఉండూరు దేముడు చొరవ:** ఈ పంపిణీ కార్యక్రమంలో ఉండూరు దేముడు గారు ప్రత్యేక ఆకర్షణగా నిలిచారు. మాడుగుల మరియు చీడికాడ మండలాలకు చెందిన బాధితుల సమస్యలను స్వయంగా తెలుసుకుని, వారికి త్వరితగతిన నిధులు మంజూరయ్యేలా అధికారులతో సమన్వయం చేయడంలో ఆయన కీలక పాత్ర పోషించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, "అనారోగ్యంతో ఆర్థిక ఇబ్బందుల్లో ఉన్న ప్రతి ఒక్కరినీ మా ప్రభుత్వం ఆదుకుంటుంది. దరఖాస్తు చేసుకున్న ప్రతి ఒక్కరికీ న్యాయం జరిగేలా చూస్తాం" అని భరోసా ఇచ్చారు.కార్యక్రమ వివరాలు:పంపిణీ మొత్తం: రూ.



8,92,971/- (17 మంది లబ్ధిదారులకు)ముఖ్య అతిథులు: ఎమ్మెల్యే బండారు సత్యనారాయణ మూర్తి, ఉండూరు దేముడు .పాల్గొన్న ఇతర నాయకులు: పుప్పాల అప్పలరాజు (మార్కెట్ కమిటీ చైర్మన్), అద్దేపల్లి జగ్గారావు (పెద్దేరు రిజర్వాయర్ చైర్మన్), పుప్పాల లక్ష్మీనారాయణ (పట్టణ టీడీపీ అధ్యక్షులు), నందారపు సన్యాసిరావు (మండల అధ్యక్షులు) తదితరులు.తమకు అండగా నిలిచిన ఎమ్మెల్యే గారికి మరియు నిరంతరం అందుబాటులో ఉంటూ సహాయం అందిస్తున్న ఉండూరు దేముడు గారికి లబ్ధిదారులు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు.

# పల్లెకు రహదారుల శోభ..

♦రూ. 10.7 కోట్లతో అభివృద్ధి పనులకు మంత్రి అచ్చెన్నాయుడు శంకుస్థాపన

♦గ్రామాల్లో మౌలిక సదుపాయాల కల్పనే కూటమి ప్రభుత్వ లక్ష్యం



మనంన్యూస్ టెక్కలి: గ్రామా ల్లో కనీస మౌలిక సదుపాయాలు కల్పించడమే కూటమి ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని రాష్ట్ర వ్యవ సాయ శాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు స్పష్టం చేశారు. గత ఐదేళ్ల పాలనలో గ్రామాల అభివృద్ధి పూర్తిగా నిర్లక్ష్యానికి గురైందని ఆయన విమ ర్శిం చారు. శుక్రవారం టెక్కలి నియో జక వర్గంలో పలు గ్రామాలను అనుసంధానించే రహదారులు, డ్రైనేజీ అభివృద్ధి పనులకు మంత్రి శ్రీకారం చుట్టారు. మొత్తం రూ. 10.7కోట్ల భారీ అంచనా వ్యయంతో పలు అభివృద్ధి పను లకు ఆయన శంకు స్థాపనలు, ప్రారం భోత్సవాలు చేశారు.

**అభివృద్ధి బాటలో పల్లెలు:**మంత్రి అచ్చె న్నాయుడు శుక్రవారం మధ్యాహ్నం నుంచి నియోజక వర్గంలో సుడిగాలి పర్యటన చేశారు. మొదటగా నర్సింగపల్లి గ్రామంలో రూ.11 లక్షల వ్యయంతో నిర్మించిన అంతర్గత సీసీ రహదారులను ఆయన ప్రారంభించారు. అనంతరం టెక్కలి శ్రీలక్ష్మీ నరసింహస్వామి ఆలయం నుంచి సుదర్శన్ థియేటర్ వరకు రూ. 98 లక్ష లతో చేపట్టనున్న పనులకు శంకుస్థాపన చేశారు. కొద్రవీధి నుంచి టెక్కలి గ్రామ పంచాయతీ వరకు రూ. 30 లక్షల అంచనా వ్యయంతో నిర్మించనున్న సీసీ రహదారి పనులకు భూమి పూజ చేశారు.సాయంత్రం వేళ నౌపాడ - మెలియాపుట్టి ఆర్ అండ్ బి రహదారి విస్తరణలో భాగంగా డమర గ్రామం, టెక్కలి అంబేద్కర్ కూడలి మరియు నౌపాడ మూడు రోడ్ల జంక్షన్ వద్ద వరుస శంకు స్థాపనలు నిర్వహించారు.ఈ కార్యక్రమాల్లో స్థానిక కూటమి నాయకులు, ప్రజాప్రతి నిధులు, పెద్ద సంఖ్యలో ప్రజలు పాల్గొ న్నారు.

# ఒమ్మలి జడ్పీహెచ్ పాఠశాలలో ఘనంగా పదో తరగతి విద్యార్థుల వీడ్కోలు వేడుక

## అత్యంత అద్భుతంగా ఆర్గనైజ్ చేసిన దేవుడు మాస్టర్

## విద్యార్థులు ఉన్నత శిఖరాలు అధిరోహించాలి: సర్పంచ్ సుంకరి సింహాచలం నాయుడు




**మాడుగుల మనం ప్రతినిధి న్యూస్ ఫిబ్రవరి 06:** మాడుగుల మండలం ఒమ్మలి గ్రామ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పదో తరగతి విద్యార్థుల వీడ్కోలు సమావేశం అత్యంత ఉత్సాహభరిత వాతావరణంలో జరిగింది. పాఠశాల విద్యను పూర్తి చేసుకుని బయటకు వెళ్తున్న విద్యార్థులకు తోటి విద్యార్థులు మరియు ఉపాధ్యాయ బృందం ఘనంగా వీడ్కోలు పలికారు.

**దేవుడు మాస్టర్ నిర్వహణ అమోఘం:**ఈ కార్యక్రమం విజయవంతం కావడంలో దేవుడు మాస్టర్ గారు కీలక పాత్ర పోషించారు. కార్యక్రమ ప్రణాళిక నుండి వేదిక నిర్వహణ వరకు ప్రతి అంశాన్ని ఆయన అత్యంత అద్భుతంగా ఆర్గనైజ్ చేశారు. ఆయన ఆధ్వర్యంలో విద్యార్థులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు, నృత్యాలు సభికులను కట్టిపడేశాయి. కార్యక్రమాన్ని ఇంత క్రమశిక్షణతో, ఉల్లాసంగా నిర్వహించినందుకు దేవుడు మాస్టర్ గారిని పాఠశాల యాజమాన్యం మరియు గ్రామ పెద్దలు ప్రత్యేకంగా అభినందించారు.

**లక్ష్యాల వైపు అడుగులు:**

కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా హాజరైన గ్రామ సర్పంచ్ శ్రీ సుంకరి సింహాచలం నాయుడు, పాఠశాల చైర్మన్ శ్రీ ఉగ్గిని శ్రీనివాసరావు గారు విద్యార్థులను ఉద్దేశించి ప్రసంగించారు. సర్పంచ్ మాట్లాడుతూ.. విద్యార్థులు కేవలం చదువులోనే కాకుండా క్రమశిక్షణలోనూ ముందుండాలని, కష్టపడి చదివి గ్రామానికి, తల్లిదండ్రులకు పేరు తీసుకురావాలని కోరారు.

**భావోద్వేగాల మధ్య వీడ్కోలు:** ప్రధానోపాధ్యాయులు శ్రీ అప్పారావు పర్యవేక్షణలో జరిగిన ఈ వేడుకలో విద్యార్థులు తమ ఉపాధ్యాయులతో ఉన్న అనుబంధాన్ని గుర్తు చేసుకుంటూ భావోద్వేగానికి లోనయ్యారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు, సిబ్బంది, విద్యార్థుల తల్లిదండ్రులు మరియు గ్రామస్తులు పాల్గొన్నారు. విద్యార్థులకు జ్ఞాపికలను అందజేసి వారి భవిష్యత్తు బాగుండాలని ఆశీర్వదించారు

# ప్రకృతి వ్యవసాయ పొలాల్లో భూసార పరీక్షలు.

**మనంన్యూస్ నరసన్నపేట:** నరసన్నపేట మండలం సత్యవరం NMNF గ్రామంలో ప్రకృతి వ్యవసాయ స్టేట్ రీజనల్ అధికారి హేమసుందర్ ఆధ్వర్యంలో ప్రకృతి వ్యవసాయ రైతులు చల్ల. రాజులమ్మ, శీర. లక్ష్మీనారాయణ, శీర. రామారావు, హనుమంతు. పైడుకొండ పొలాల్లో భర్జీసార పరీక్షలో నిర్వహించడం జరిగింది. ఈ మట్టి పరీక్షలు చేయడం ద్వారా నేలలో పోషకాలు ఎక్కువ ఉన్నాయా, లేదా తక్కువ ఉన్నాయా ఈ మట్టి పరీక్షలు ద్వారా తెలుసుకోవచ్చునని. తద్వారా నిస్సారమైన నేలను ప్రకృతి వ్యవసాయ పద్ధతుల ద్వారా సారవంతం చేసుకోవచ్చని. స్టేట్ రీజనల్ అధికారి హేమసుందర్ రైతుల ఉద్దేశించి మాట్లాడారు.ఈ కార్యక్రమంలో ప్రకృతి వ్యవసాయ ఎన్ఎఫ్ఏ. గోవింద్ రెడ్డి, మాస్టర్ ట్రైనర్ తోట.రమణ ఐసిఆర్పిరెడ్డి. శ్రీదేవి, జరుగుల్ల. కమలమ్మ, రావాడ. ధనం మరియు గ్రామ రైతులు పాల్గొన్నారు.

# మహాశివరాత్రి ఏర్పాట్లు.. స్వయంగా పరిశీలించిన కలెక్టర్

♦క్యూలైన్లు, సౌకర్యాలపై అధికారులకు కీలక ఆదేశాలు ♦18న చక్రతీర్థం.. ఏర్పాట్లు పక్కాగా ఉండాలని స్పష్టం



**మనం ప్రతినిధి శ్రీకాకుళం:** మహా శివరాత్రి ఉత్సవాలకు ముస్తాబవుతున్న శ్రీముఖలింగం క్షేత్రాన్ని జిల్లా కలెక్టర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్ జిల్లా ఎస్పీ కె.వి మహేశ్వర రెడ్డితో కలిసి మంగళవారం క్షేత్రస్థాయిలో సందర్శించి ఏర్పాట్లను పరిశీలించారు. ఆలయ పరిసరాలను క్షుణ్ణంగా తనిఖీ చేసిన ఆయన, భక్తులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా పకడ్బందీ చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. దర్శనానికి వచ్చే భక్తుల కోసం ఏర్పాటు చేస్తున్న క్యూలైన్లు, మంచినీటి వసతి, పబ్లిక్ అడ్రస్ సిస్టమ్ పనులను కలెక్టర్ పర్యవేక్షించారు. అత్యవసర సేవల కోసం మెడికల్ టీమ్స్, అంబులెన్స్‌లను సిద్ధంగా ఉంచాలని, పబ్లిక్ టాయిలెట్ల నిర్వహణపై ప్రత్యేక దృష్టి సారించాలని సూచించారు. ఉత్సవాల పర్యవేక్షణ కోసం ప్రత్యేకంగా కంట్రోల్ రూమ్‌ను



ఏర్పాటు చేయాలన్నారు. భద్రత విషయంలో రాజీ పడకూడదని, సీసీ కెమెరాలతో పాటు డ్రోన్ల ద్వారా నిరంతరం నిఘా ఉంచాలని అధికారులకు దిశానిర్దేశం చేశారు.

**చక్రతీర్థ యాత్రకు ప్రత్యేక ప్రణాళిక :** ఉత్సవాల్లో అత్యంత కీలకమైన చక్రతీర్థ స్నానాల ఏర్పాట్లపై కలెక్టర్ సుదీర్ఘంగా చర్చించారు. 18వ తేదీన ఉదయం 10 గంటల వరకే భక్తులకు దర్శనాలు ఉంటాయని, మధ్యాహ్నం 12 గంటలకు చక్రతీర్థ యాత్ర ప్రారంభమవుతుందని ఆలయ సిబ్బంది ఈ సందర్భంగా కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లారు. 17వ తేదీ సాయంత్రం 5 గంటల నుంచే ఒడిశా తదితర ప్రాంతాల నుంచి యాత్రికుల రద్దీ పెరుగుతుందని, వారందరికీ ఎటువంటి అసౌకర్యం కలగకుండా పార్కింగ్ స్థలాలు, ఇతర వసతులు సిద్ధం చేయాలని ఆయన ఆదేశించారు.నాలుగు రోజుల పాటు జరిగే ఈ ఉత్సవాల్లో ప్రతి అధికారి బాధ్యతగా పనిచేయాలని కలెక్టర్ పేర్కొన్నారు. ముఖ్యంగా చక్రతీర్థ స్నానాల రోజు భక్తుల తాకిడి ఎక్కువగా ఉండే అవకాశం ఉన్నందున, వంశధార నది తీరంలో గజ ఈతగాళ్లను అందుబాటులో ఉంచాలని సూచించారు. భక్తులకు అవసరమైన సమాచారాన్ని ఎప్పటికప్పుడు చేరవేసేలా చూడాలన్నారు. జిల్లా ఎస్పీ కేవీ మహేశ్వర్ రెడ్డి మాట్లాడుతూ వివిధ శాఖల అధికారులు కు సీసీటీవీ, పార్కింగ్ ప్రదేశాలు ,కంట్రోల్ రూమ్ లో ఉండవలసిన ఇతర శాఖల సిబ్బందికి సూచనలు జారీ చేశారు.ఈ క్షేత్రస్థాయి పర్యటనలో జిల్లా కలెక్టర్‌తో పాటు రెవెన్యూ, పోలీస్, దేవాదాయ, జలవనరులు శాఖల అధికారులు, ఆలయ అర్చకులు, సిబ్బంది పాల్గొన్నారు.